www.vishalabharati.com
epaper:vishalabharati.com

బుధవారం, హైదరాబాద్
24.07.2024
సంపుటి:2 సంచిక:280

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

## నీట్ మళ్లీ నిర్వహించాల్సిన అవసరం లేదు

- లీకేజీ అధికారిక ఆధారాలు లేవు
- మళ్లీ పరీక్ష పెడితే 24 లక్షల మందికి ఇబ్బంది
- ఝూర్ఖండ్ బిహార్‌లో కేంద్రాల్లో ప్రశ్నపత్రం లీకైంది
- 155 మంది లబ్ధిపొందారు
- ఇంకా సీబీఐ దర్యాప్తు జరుగుతుంది
- సుప్రీంకోర్టు తీర్పు



..మిగతా 2 లో

₹ BUDJET 2024

# కేంద్ర బడ్జెట్ 48.21లక్షల కోట్లు





- కూటమి పక్షాలకు భారీ కేటాయింపు
- తెలంగాణకు గుండు సున్న
- వేతన జీవికి ఊరట
- భారీగా తగ్గిన బంగారం, వెండి ధరలు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇవాళ లోక్‌సభలో బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్ మొత్తంలో వివిధ రంగాలన్నింటికి కలిపి రూ.48.21 లక్షల కోట్ల కేటాయింపులు చేశారు. అంటే స్థూలంగా బడ్జెట్ పరిమాణం రూ.48.21 కోట్లు. ఇందులో మొత్తం ఆదాయాన్ని రూ.32.07 లక్షల కోట్లుగా, దానిలో పన్ను ఆదాయాన్ని రూ.28.83 లక్షల కోట్లుగా చూపించారు.ఈ ఏడాది ద్రవ్యలోటు 4.9 శాతంగా ఉండవచ్చని బడ్జెట్‌లో అంచనా వేశారు. అప్పులు, పన్నేతర ఆదాయాలు రూ.16 లక్షల కోట్లుగా అంచనా కట్టారు. అదే విధంగా నూతన పింఛన్ విధానంలో త్వరలో మార్పులు చేయనున్నట్లు తెలిపారు. సంప్రదింపుల కమిటీ సిఫార్సుల ఆధారంగా త్వరలో నిర్ణయం తీసుకోనున్నట్లు చెప్పారు. ప్రత్యక్ష విదేశీ పెట్టుబడుల విధానంలోనూ, ఇతర దేశాల్లో భారత్ పెట్టుబడుల విధానంలోనూ సరళీకరణలు తీసుకురానున్నట్లు వెల్లడించారు.వాణిజ్య అనుకూల విధానాలకు జన్ విశ్వాస్ బిల్లుతో మరిన్ని సంస్కరణలు చేయనున్నట్లు తెలిపారు. భవిష్యత్ తరాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించనున్నట్లు చెప్పారు. యూఎల్ పిన్ ద్వారా ప్రతి భూకమతానికి ప్రత్యేక గుర్తింపు సంఖ్య కేటాయించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి భూకమతానికి భూ ఆధార్ ద్వారా గుర్తింపు ఇవ్వనున్నట్లు వెల్లడించారు. దేశీయ విద్యాసంస్థల్లో ఉన్నత విద్య కోసం రూ.10 లక్షల వరకు రుణాలు ఇవ్వనున్నట్లు ప్రకటించారు.

ఎన్డీయే 3.0 కూటమి ప్రభుత్వంలో కీలక భాగస్వామ్యంగా ఉన్న ఏపీ, బీహార్‌లకు కేంద్ర బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరాల జల్లు కురిపించారు. ఏపీలో రాజధాని అమరావతికి ప్రత్యేక ఆర్థిక సాయం ప్రకటించారు. అలాగే, నితీశ్ కుమార్ నేతృత్వంలోని బీహార్‌కు పలు అభివృద్ధి, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ప్రకటించారు. అయితే, బీహార్‌కు ప్రత్యేక హోదా ప్రకటించాలన్న డిమాండ్‌ను మాత్రం కేంద్ర ప్రభుత్వం తిరస్కరించింది. వచ్చే ఆర్థిక సంవత్సరానికి బీహార్‌లో వివిధ ప్రాజెక్టుల కోసం రూ.26 వేల కోట్లు కేటాయించారు. అక్కడ ఎయిర్ పోర్టులు, విమానాశ్రయాలు, వైద్య కళాశాలలు, క్రీడా మౌలిక సదుపాయాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని చెప్పారు. అలాగే, జార్ఖండ్, పశ్చిమబెంగాల్

..మిగతా 2 లో



ఈ బడ్జెట్‌లో మా ప్రభుత్వం ఉపాధి ఆధారిత పోత్సాహక పథకాన్ని ప్రకటించింది. ఇది అనేక ఉపాధి అవకాశాలను సృష్టించేందుకు దోహదపడుతుంది. ఈ పథకం కింద కొత్తగా ఉద్యోగంలో చేరేవారికి మొదటి వేతనాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుంది. నైపుణ్యాభివృద్ధికి మద్దతు ఇవ్వడమే కాకుండా ఇంటర్న్‌షిప్ ద్వారా కోటి మంది యువతకు పెద్ద కంపెనీల్లో పనిచేసేందుకు అవకాశం లభిస్తుంది. గ్రామాల నుంచి మహానగరాల వరకు అందర్నీ వ్యాపారవేత్తలను చేయడమే మా లక్ష్యం. ఈ ఉద్దేశంతోనే ముద్ర యోజన రుణాలను రూ.10 లక్షల నుంచి 20 లక్షలకు పెంచాం.- నరేంద్ర మోదీ, ప్రధాని



ఇది కుర్చీ బచావో బడ్జెట్ అని ఆరోపించారు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ. మిత్ర పక్షాలకు బుజ్జగించేందుకు ఇతర రాష్ట్రాల ప్రయోజనాలను పక్కనబెట్టి వారికి వరాలు కురిపించారని ఆరోపించారు. సామాన్య ప్రజలకు ఎలాంటి ఉపశమనం ఇవ్వకుండా, ఆశ్రిత పెట్టుబడుదారులకు హామీలు ఇచ్చారని విమర్శించారు. ఇది గత బడ్జెట్‌ల కాపీ పేస్ట్ మాత్రమే అని రాహుల్ గాంధీ ఎద్దేవా చేశారు.

- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ.



భారత్ వ్యవస్థాపక శక్తి, వ్యాపారాన్ని సులభతరం చేసి దేశాన్ని ఆర్థిక వృద్ధి వైపు నడిపించడంలో మోదీ సర్కార్ నిబద్ధతను ఈ బడ్జెట్ తెలియజేస్తోంది. పన్ను విధానం శ్లాబుల్లో మార్పులు, నియమాలను సరళీకృతం చేసింది. దీనిద్వారా పన్ను చెల్లింపుదారులకు కేంద్రం ఉపశమనం కలిగిస్తోంది.

- -అమిత్ షా, కేంద్ర మంత్రి



ఇది ప్రజలకు నిరాశతో కూడిన బడ్జెట్. యువత, రైతులను పూర్తిగా ఈ బడ్జెట్లో విస్మరించారు. ప్రభుత్వాన్ని కాపాడుకునేందుకు బిహార్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలకు భారీ అభివృద్ధి ప్రాజెక్టను ప్రకటించారు. దేశంలోనే అత్యధిక జనాభా ఉన్న ఉత్తర్ప్రదేశ్కు ఎలాంటి సహాయం అందించలేదు.

- అఖిలేష్ యాదవ్



## కన్నతండ్రిగా బాధ ఉండదా?

- నేను ఇప్పుడు అగ్నిపర్వతంలా ఉన్నా
- రాజకీయ కక్షతోనే ఎమ్మెల్సీ కవితను జైల్లో పెట్టారు
- కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ శాసనసభాపక్ష సమావేశం
- అసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహాలపై ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం
- ఇంతకంటే ఇబ్బందికర పరిస్థితుల్లోనే తెలంగాణ సాధించా
- నలుగురు ఎమ్మెల్యేలతో కాంగ్రెస్ అధికారంలోకి రాలేదా?
- పార్టీ వదిలి వెళ్లే వారి గురించి ఆలోచించాల్సిన అవసరం లేదు
- ఎల్పీ మీటింగ్‌కు దూరంగా ఉన్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు
- కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతారా..? లేదా..?

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

రాజకీయ కక్షతోనే ఎమ్మెల్సీ కవితను జైల్లో పెట్టారని, సొంత బిడ్డ జైల్లో ఉంటే కన్నతండ్రిగా బాధ ఉండదా? అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. తెలంగాణ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ శాసనసభాపక్ష సమావేశం జరిగింది. అసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహాలపై పార్టీ ఎమ్మెల్యేలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. తెలంగాణ భవన్ వేదికగా జరిగిన సమావేశంలో ఉభయ సభల్లో ప్రస్తావించాల్సిన అంశాలపై మార్గనిర్దేశం చేశారు. అధికారం కోల్పోయిన తర్వాత కేసీఆర్ అధ్యక్షతన పార్టీ శాసనసభాపక్ష సమావేశం జరగడం ఇదే తొలిసారి. ''నేను ఇప్పుడు అగ్నిపర్వతంలా ఉన్నా. పార్టీలో క్లిష్ట పరిస్థితులు ఏమీ లేవు. ఇంతకంటే ఇబ్బందికర పరిస్థితుల్లోనే తెలంగాణ సాధించా. నలుగురు ఎమ్మెల్యేలతో కాంగ్రెస్ అధికారంలోకి రాలేదా? ప్రతిపక్షంలో ఉన్నప్పుడే ఎమ్మెల్యేలు బాగా ఎదుగుతారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలనపై పట్టు సాధించలేకపోయింది. పాలనపై దృష్టి పెట్టకుండా భారాసను అబాసుపాలు

..మిగతా 2 లో

### అసెంబ్లీకి వస్తారా..? లేదా..?

ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతారా..? లేదా..? అన్నది హాట్ టాపిక్ గా మారింది. అయితే ఈ సారి అసెంబ్లీకి వస్తారని జోరుగా ప్రచారం జరిగింది. ఇవాళ సమావేశాలు ప్రారంభమయ్యాయి. బీఏసీ సమావేశానికి ఆయనే హాజరవుతారని అంతా భావించారు. సీన్ కట్ చేస్తే బీఆర్ఎస్ తరపున మాజీ మంత్రులు హరీశ్ రావు, వేముల ప్రశాంత్ రెడ్డి హాజరయ్యారు. అంతకుముందు కేసీఆర్ మధ్యాహ్నం తర్వాత తెలంగాణ భవన్ లో జరిగిన బీఆర్ఎస్ ఎల్పీ సమావేశానికి హాజరై ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు. కొందరు పార్టీ నేతలు మాత్రం బడ్జెట్ రోజు అసెంబ్లీకి వస్తారని చెబుతున్నారు. అయితే నిన్న హరీశ్ రావు మీడియాతో చేసిన చిట్ చాట్ లో కేసీఆర్ అసెంబ్లీకి వస్తారో లేదో..? చెప్పం.. అది మా స్ట్రాటజీ అంటూ దాటవేశారు.



## రాజకీయ పక్షపాత బడ్జెట్

- పూర్తి అంధకార బడ్జెట్
- ప్రజలను మోసగించిన బడ్జెట్
- బెంగాల్ సీఎం మమత బెనర్జీ

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**

కేంద్రం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి, పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ తీవ్ర విమర్శలు చేశారు. ఈ బడ్జెట్ పూర్తిగా రాజకీయ పక్షపాత వైఖరితో కూడిన బడ్జెట్ అని ఆమె మండిపడ్డారు.ఈ బడ్జెట్‌కు ఒక దిక్కూదివానం లేదని, ఇది కేవలం పొలిటికల్ మిషన్ అని మమత ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ బడ్జెట్ సామాన్యుల జీవితాల్లో వెలుగులు నింపుతుందని వాళ్లు (బీజేపీ నేతలు) చెప్పుకుంటున్నారని, కానీ ఇది పూర్తిగా అంధకార బడ్జెట్ అని మమత విమర్శించారు. ఎన్నికల సందర్భంగా వాళ్లు

..మిగతా 2 లో



## పెద్దన్న అంటే.. అడ్డంగా ముంచేశారు

### కేంద్ర బడ్జెట్ కుర్చీ బచావో బడ్జెట్‌లా ఉంది

- మెట్రోకు నిధుల్లేవు.. ఐటీ కారిడార్ ఊసే లేదు
- అమరావతికి వేల కోట్లు ఇస్తరు.. మెట్రోకు ఇవ్వరా..?
- ఈ బడ్జెట్ క్విడ్ ప్రోకోలా ఉంది
- పోలవరానికి వేలకోట్లు ఇచ్చారు.. పాలమూరు ఏం పాపం చేసింది..?
- సబ్ కా సాత్.. సబ్ కా వికాస్ బీజేపీ బోగస్ నినాదం
- కుర్చీ కోసం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టారు
- అసెంబ్లీ సమావేశాల్లో కేంద్రం వివక్షపై చర్చిస్తాం
- కిషన్ రెడ్డి తక్షణమే రాజీనామా చేయాలి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

కేంద్ర బడ్జెట్ 2024 కేటాయింపులపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ పట్ల కేంద్రం వివక్ష మాత్రమే కాదని.. కక్ష సాధించినట్టు తెలుస్తోందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. బడ్జెట్‌లో తెలంగాణ పదాన్ని నిషేధించారని.. తెలంగాణ పదాన్ని పలకడానికి కూడా కేంద్ర ప్రభుత్వం ఇష్టపడడం లేదని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. తెలంగాణ ఏర్పాటు పట్ల మోదీకి ఉన్న కక్షను మరోసారి చాటారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణకు వస్తే తాను స్వయంగా వెళ్లి స్వాగతం పలికి.. పెద్దన్న పాత్ర పోషించాలని అడిగినట్టు వివరించారు. కానీ.. ఆయన దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పెద్దన్నలా ఉండాల్సిన ప్రధానికి ఇలా చేయటం సరికాదని.. ఇది మోదీకి మంచి పేరు తీసుకురాదన్నారు.

**గత ప్రభుత్వాలు చెప్తే అర్థం కాలే.. ఇప్పుడు అర్థమైంది**

ప్రధాని మోదీని తానే స్వయంగా మూడుసార్లు కలిశానని రేవంత్ రెడ్డి తెలిపారు. కేంద్ర, రాష్ట్ర సంబంధాలను మెరుగుపరుద్దామని ప్రధానితో చెప్పినట్టు పేర్కొన్నారు. తమ మంత్రులు కూడా కేంద్ర మంత్రులను పలుమార్లు కలిశారని తెలిపారు. కాంగ్రెస్ సర్కారు ఏర్పడిన తర్వాత 18 సార్లు ఢిల్లీ వెళ్లి కేంద్ర మంత్రులను

..మిగతా 2 లో

## అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూర్చే బడ్జెట్

- 4 కోట్ల యువతకు ఉపాధి
- మధ్య, ఎగువ మధ్య తరగతి వారికి పన్ను ఆదా
- పేదలను శక్తివంతం చేస్తుంది

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**



ఆత్మనిర్భర భారత్ నిర్మాణమే లక్ష్యంగా కేంద్రం బడ్జెట్ ప్రవేశ పెట్టిందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్ పై మాట్లాడిన ఆయన దేశీయ ఉత్పత్తిని పెంపొందించడానికి, మధ్య, ఎగువ మధ్య తరగతి వారికి పన్ను ఆదా ప్రకటించిందని తెలిపారు. వీధి వ్యాపారుల నుంచి మొదలు రైతులు, పారిశ్రామికవేత్తల వరకు అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూర్చే విధంగా ఆర్థిక మంత్రి నిర్మల బడ్జెట్ ప్రవేశపెట్టారని అన్నారు.

సబ్ కా సాథ్ సబ్ కా వికాస్'లో భాగంగా పేదలను శక్తివంతం చేయడం, అన్నదాత ఉత్పాదక సామర్థ్యాలను పెంచేలా కేంద్రం నిర్ణయం తీసుకుందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. కోటిమంది పట్టణ పేద, మధ్యతరగతి కుటుంబాల గృహ అవసరాలను తీర్చడానికి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడిని కేంద్రం బడ్జెట్లో ప్రతిపాదించిందని తెలిపారు. 4 కోట్ల మంది యువతకు ఉపాధి కల్పించడమే కేంద్రం లక్ష్యం పెట్టుకుందని వివరించారు.కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదల బడ్జెట్‌గా అభివర్ణించారు బీజేపీ

..మిగతా 2 లో



## తెలంగాణకు గుండు సున్నా

- మరోసారి కేంద్రం అన్యాయం చేసింది
- ఆర్థిక మంత్రి కనీసం తెలంగాణ పేరును కూడా పలకలేదు
- తెలంగాణ అంటే కేంద్రానికి ఎందుకీ నిర్లక్ష్యం?
- పునర్విభజన చట్టం అంటే ఏపీ ఒక్కటే కాదు కదా?
- 16మంది ఎంపీలతో చంద్రబాబు కేంద్రాన్ని శాసిస్తున్నారు
- అన్యాయం జరుగుతుంటే మన ఎంపీలు ఎందుకు నోరు మెదపలేదు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

తెలంగాణకు మరోసారి కేంద్రం అన్యాయం చేసింది.. ఆర్థిక మంత్రి కనీసం తెలంగాణ పేరును కూడా పలకలేదు.. తెలంగాణ అంటే కేంద్రానికి ఎందుకీ నిర్లక్ష్యం?.. పునర్విభజన చట్టం అంటే ఏపీ ఒక్కటే కాదు.. ఏపీతో పాటు తెలంగాణకు కూడా న్యాయం చేయాలి.. ఏపీకి నిధులిస్తే మాకేం బాధలేదు.. అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ కేటీఆర్ పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్ పై స్పందించిన కేటీఆర్ ఇప్పటికైనా తెలంగాణ ప్రజలు మేలుకోవాలని సూచించారు. కాంగ్రెస్‌కి 8, బీజేపీకి 8 స్థానాలు ఇచ్చినందుకు.. తెలంగాణ ప్రజలకు కేంద్రం ఇచ్చింది

..మిగతా 2 లో



# పెద్దన్న అంటే.. అడ్డంగా ముంచేశారు

మొదటిపేజీ తరువాయి

కలిసి నిధులు ఇవ్వాలని కోరినట్టు తెలిపారని రేవంత్ తీవ్ర విమర్శలు గుప్పించారు. బీజేపీ ప్రభుత్వం తెలంగాణ పట్ల వివక్ష చూపిస్తోందని.. కక్ష సాధిస్తోందని గత ప్రభుత్వాలు చెప్తే అర్థం కాలేదని.. ఇప్పుడు అసలు విషయం పూర్తిగా బయటపడిందని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.

**తెలంగాణలో బీజేపీకి నూకలు చెల్లినట్లే**

తెలంగాణకు IIM ఎందుకు ఇవ్వరు? పోలవరంకి ఇచ్చేవారు, పాలమూరు ఎత్తిపోతలకు ఎందుకు ఇవ్వరు? అమరావతికి ఇచ్చేటప్పుడు, హైదరాబాద్ మెట్రో, మూసీకి ఎందుకు ఇవ్వరు? వరంగల్‌లో ఎయిర్ పోర్టుకు ఎందుకు ఇవ్వరు? పెద్దన్నగా భావిస్తుంటే, దుర్మార్గంగా భావిస్తున్నారు. క్విడ్ ప్రోకో కింద నిధులు విడుదల చేస్తున్నట్లు ఈ బడ్జెట్ ఉంది. ప్రధానమంత్రి లాలూచీలో తెలంగాణ ప్రజల హక్కులను కాలరాశారు. ప్రజలు సహించరు. మా నిరసన తెలుపుతాం. బడ్జెట్ సమావేశంలో నిరసన తెలుపుతాం. మిగతా ఎంపీలను సమన్వయం చేసుకొని, తెలంగాణ హక్కుల కోసం పోరాడుతాం. అది ఏపీ విభజన చట్టం మాత్రమే కాదు, తెలంగాణ విభజన చట్టం కూడా. తెలంగాణ ప్రజలకు బీజేపీ సమాధానం చెప్పాలి. మేము ఫ్రెండ్లీగా ఉండాలని ప్రయత్నిస్తుంటే, కేంద్రం ఇలా చేసింది. బడ్జెట్‌ని సవరించి, తెలంగాణకు అవసరమైన నిధులు ఇవ్వాలి. మెట్రో విస్తరణకు నిధులు ఇవ్వాలి. ఫార్మా విలేజ్‌లకు నిధులు ఇవ్వాలి. మూసీ రివర్ ఫ్రంట్ కోసం నిధులను సవరించిన బడ్జెట్‌లో ఇవ్వాలి. కక్షలు, వివక్షలు పక్కన పెట్టి, తెలంగాణ అభివృద్ధికి సహకరించాలి. లేదంటే బీజేపీకి తెలంగాణలో నూకలు చెల్లినట్లే. కిషన్ రెడ్డి గారు ఉపన్యాసాలు ఇవ్వడం కాదు.. తెలంగాణకు నిధులు ఏం తెచ్చారో చెప్పాలని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు.

**వికసిత్ భారత్‌లో తెలంగాణ ఉండదా?**

హైదరాబాద్‌కు నిధులు ఇస్తే దేశ ఎకానమికి ఉపయోగపడుతుందని మోదీకి వివరించినట్టు రేవంత్ రెడ్డి చెప్పారు. పదేళ్లలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యంతో ఐటీఐఆర్ కారిడార్ మరుగున పడింది. సబ్ కా సాత్ సబ్ కా వికాస్ స్లోగన్ బోగస్ అని బీజేపీ నిరూపించిందన్నారు. వికసిత్ భారత్‌లో తెలంగాణ ఉండదా అని కేంద్రంపై ప్రశ్నల వర్షం కురిపించారు. వికసిత్ భారత్‌లో తెలంగాణ భాగం కాదని కేంద్రం అనుకుంటున్నట్లుంది. ఇది కుర్చీ బచావో బడ్జెట్ లాగా ఉంది. బీహార్, ఏపీకి తప్ప ఇతర రాష్ట్రాలకు ఏమీ ఇవ్వలేదు. తన కుర్చీని కాపాడుకునేందుకే ఈ బడ్జెట్ అన్నట్లుంది. ఇంతటి వివక్ష, ఇంతటి కక్ష ఎప్పుడూ లేదు. తెలంగాణ రాష్ట్రం, ప్రజలు, 8 ఎంపీ సీట్లు, 35 శాతం ఓట్లను బీజేపీకి ఇచ్చారు. తెలంగాణ ప్రజల నిర్ణయం వల్ల ప్రధాని మోదీ ఆ సీటులో కూర్చున్నారు. కృతజ్ఞత చూపించాల్సిన మోదీ... కక్షపూరితంగా వ్యవహరించారు. తెలంగాణ ఆత్మగౌరవం పట్ల కేంద్రానికి పట్టింపు లేనట్లుగా కేంద్ర వ్యవహరించింది. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలి. ఆయన ప్రజలకు క్షమాపణ చెప్పి, మంత్రి వర్గం నుంచి తప్పుకోవాలని అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

**కాంగ్రెస్ ఎంపీలు మాత్రం చూస్తూ ఊరుకోరు**

తెలంగాణకు ఇంత అన్యాయం జరుగుతుంటే కిషన్ రెడ్డి తలవంచుకుని మౌనం పాటించారంటూ ఎద్దేవా చేశారు రేవంత్ రెడ్డి. తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు మాత్రం చూస్తూ ఊరుకోరని చెప్పారు. బడ్జెట్ సవరించే అవకాశం ఉందని రేవంత్ రెడ్డి తెలిపారు. బడ్జెట్ సవరించి మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, ఫార్మా విలేజ్ నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. రేపు అసెంబ్లీలో ప్రశ్నోత్తరాలు పూర్తైన వెంటనే, మంత్రి శ్రీధర్ బాబు.. ఈ కక్ష పూరిత వ్యవహారాన్ని ఖండిస్తూ, తెలంగాణలో తీర్మానం చేసి, ప్రధానికి తెలిపే చర్యలన్నీ తీసుకోవాలని సూచిస్తున్నా. ఈ వివక్ష మంచిది కాదు. ఈ వివక్షే తట్టుకోలేక 2023లో రాష్ట్ర ప్రజలు తీర్పుగా ఇచ్చారు. మళ్లీ అలాంటి పరిస్థితిని మాకు కల్పించవద్దు. బీజేపీ 8 మంది ఎంపీలు, 1 ఎంఐఎం ఎంపీ కలిసి.. మొత్తం తెలంగాణలో 17 మంది ఎంపీలూ, పార్లమెంట్‌లో నిరసన తెలపాలి. రాష్ట్ర హక్కుల కోసం కలిసి కట్టుగా పోరాడాలి. కేంద్రం తీరును కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా తప్పుపడుతోంది. తప్పనిసరిగా నిరసన కార్యక్రమం తెలుపుతామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

# రాజకీయ పక్షపాత బడ్జెట్

మొదటిపేజీ తరువాయి



(బీజేపీ నేతలు) చాలా పొడుగులు మాట్లాడుతారని, ఒక్కసారి ఓట్లు పడ్డాయంటే వాళ్లు అన్నీ మర్చిపోతారని ఆమె ఫైరయ్యారు. డార్జిలింగ్, కలింపాంగ్ ప్రజలకు అధికార బీజేపీ ద్రోహం చేసిందని మండిపడ్డారు.

ఈ బడ్జెట్ సామాన్యులకు ఉపయోగపడే బడ్జెట్ కాదని, ఇది ప్రజా వ్యతిరేక, పేదల వ్యతిరేక బడ్జెట్ అని మమతాబెనర్జి విమర్శించారు. ఈ బడ్జెట్ కేవలం ఒక పార్టీకి మాత్రమే లబ్ధి చేకూర్చేలా ఉన్నదని, రాజకీయ పక్షపాతంతో అవసరమైన చోట అధిక కేటాయింపులు చేశారని, ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలకు మొండి చేయి చూపించారని విమర్శించారు.

# నీట్ మళ్లీ నిర్వహించాల్సిన అవసరం లేదు

విశాలభారతి,నేషనల్ బ్యూరో:

వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే నీట్ పరీక్షను మళ్లీ జరపాలన్న డిమాండ్లను సుప్రీంకోర్టు తిరస్కరించింది. వ్యవస్థాగతమైన లీకేజీ, ఇతర అక్రమాలకు సంబంధించి అధికారిక ఆధారాలు లేవని స్పష్టం చేసింది. నీట్ పేపర్ లీక్ అయిన నేపథ్యంలో మళ్లీ పరీక్ష జరపాలని దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ DY చంద్రచూడ్, జస్టిస్ Jbపర్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రతో కూడిన ధర్మాసనం ఈ మేరకు తీర్పు ఇచ్చింది. పరీక్ష పవిత్రత దెబ్బతిన్నట్లు, వ్యవస్థాగతమైన ఉల్లంఘన జరిగిందని చెప్పటానికి ఆధారాలు లేవని పేర్కొంది. ఝార్ఖండ్‌లోని హజారీబాగ్, బిహార్‌లోని పట్నాలోని కేంద్రాల్లో నీట్ యూజీ ప్రశ్నపత్రం లీకైందన్న మాట వాస్తవం. ఈ వ్యవహారంపై సీబీఐ దర్యాప్తు చేస్తోంది. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం దాదాపు 155 మంది లబ్ధిపొందినట్లు తెలుస్తోంది. ఈ విద్యార్థులపై చర్యలు తీసుకోవాలి. పరీక్ష పవిత్రత దెబ్బతిన్నదని చెప్పేందుకు సరైన ఆధారాలు లేవు. వ్యవస్థ మొత్తం నిర్వీర్యమైందని నిర్ధరణకు రావడం ప్రస్తుత దశలో కష్టం. మళ్లీ పరీక్ష పెడితే 24 లక్షల మంది ఇబ్బంది పడతారు. వారిలో అనేకమంది వందల కి.మీల దూరం ప్రయాణం చేసి పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు" అని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ అన్నారు.ఈ ఏడాది నీట్ ప్రవేశ పరీక్ష మే 5న దేశవ్యాప్తంగా 4,750 కేంద్రాల్లో జరిగింది. దాదాపు 24 లక్షల మంది అభ్యర్థులు రాశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి 67 మంది విద్యార్థులు 720కి 720 మార్కులు సాధించారు. హరియాణాలోని ఒకే పరీక్షా కేంద్రానికి చెందిన ఆరుగురు విద్యార్థులకు తొలి ర్యాంక్ రావడం వల్ల అనుమానాలు తలెత్తాయి. ఇంత మంది టాప్ ర్యాంకును పంచుకోవడం వెనుక గ్రేస్ మార్కులు కారణమని ఇటీవల విద్యార్థులు ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలోనే 'ఫిజిక్స్ వాలా' విద్యాసంస్థ వ్యవస్థాపకుడు అలఖ్ పాండేతో పాటు మరి కొందరు దీనిపై సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు తాజాగా తీర్పు వెలువరించింది.నీట్ పరీక్ష మళ్లీ నిర్వహించాల్సిన అవసరం లేదంటూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ హర్షం వ్యక్తం చేశారు. 'సత్యమేవ జయతే' అని చెప్పిన మంత్రి, సుప్రీం తీర్పును స్వాగతించారు. రెండు రోజుల్లో ఫైనల్ ఫలితాలను విడుదల చేస్తామని వెల్లడించారు. తమ ప్రభుత్వానికి విద్యార్థుల భవిష్యత్ ముఖ్యమని చెప్పారు. భారీ స్థాయిలో పేపర్ లీక్ జరగలేదంటూ గత 2 నెలలుగా తాము చెబుతున్నామని, సుప్రీం సైతం అదే భావించిందని తెలిపారు.మరోవైపు నీట్ పేపర్ లీక్పై విచారణ జరుగుతున్న సమయంలో సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్, న్యాయవాది నెడుంపర మధ్య వాడీవేడీ చర్చ నెలకొంది. సీనియర్ న్యాయవాది నరేందర్ హుడా వాదిస్తున్న సమయంలో నెడుంపర తరుచుగా మధ్యలో వాదిస్తూ అడుపడ్డారు. హుడా తర్వాత సమయం ఇస్తామని చెప్పినా, వినకుండా మధ్యలో ఆటంకం కల్పించారు. ఈ క్రమంలోనే ఆగ్రహించిన సీజేఐ, సెక్యూరిటీని పిలిచి బయటకు పంపాలంటూ ఆదేశించారు. దీంతో స్పందించిన న్యాయవాది నెడుంపర, తానే బయటకు వెళ్లిపోతానంటూ సీజేఐకి తెలిపారు.

₹ BUDJET 2024

# కేంద్ర బడ్జెట్ 48.21లక్షల కోట్లు

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రాల అభివృద్ధికి కూడా ప్రణాళిక రూపొందిస్తామన్నారు.

**ఆ ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ**

ఏపీలో వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వనున్నట్లు నిర్మలమ్మ తెలిపారు. రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులు కేటాయిస్తామన్నారు. అలాగే, విభజన చట్టం ప్రకారం పారిశ్రామికాభివృద్ధికి సహకారం అందిస్తామని అన్నారు. హైదరాబాద్ బెంగుళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి కూడా ప్రత్యేక నిధులు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక కేంద్రాలకు నీళ్లు, విద్యుత్, రోడ్లు, హైవేల అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని స్పష్టం చేశారు. విశాఖ చెన్నై పారిశ్రామిక కారిడార్‌లోని నోడ్‌లకు ప్రత్యేక సాయం చేస్తామన్నారు. అలాగే, రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని వెల్లడించారు.

**బీహార్‌కు ప్రత్యేక నిధులు**

బీహార్‌లో కొత్త విమానాశ్రయాలు, వైద్య కళాశాలలు, క్రీడా మౌలిక సదుపాయాలను నిర్మించేందుకు ఆర్థిక సాయం. పీర్ పాయింట్ వద్ద 2,400 మెగా వాట్ల విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుతో సహా విద్యుత్ ప్రాజెక్టులు చేపడతారు.

గయాలో ఇండస్ట్రియల్ నోడ్ అభివృద్ధి, పాట్నా పూర్ణియా ఎక్స్ ప్రెస్ వే, బక్సర్ భాగల్పూర్ హైవే, బోద్‌గయా రాజ్‌గిర్ వైశాలి దర్భంగా, బక్సర్‌లో గంగానదిపై రూ.26వేల కోట్లతో వంతెనల అభివృద్ధికి సాయం చేస్తామని నిర్మలమ్మ ప్రకటించారు. ఆక్సిలరేటెడ్ ఇరిగేషన్ ఫండ్ ద్వారా బీహార్‌లో సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయిస్తామన్నారు. అలాగే, టెంపుల్ కారిడార్లు, నలంద యూనివర్శిటీ అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని స్పష్టం చేశారు.



**కొత్త పన్ను శ్లాబ్**

ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పూర్తి స్థాయి బడ్జెట్‌ను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం లోక్ సభలో ప్రవేశ పెట్టారు. ఈ బడ్జెట్‌లో కొత్తపన్ను విధానంలో పన్ను శ్లాబ్‌లకు కేంద్రం స్వల్ప మార్పులు చేసింది. రూ.3 లక్షల వరకూ వ్యక్తిగత ఆదాయం ఉన్న వారు ఎలాంటి ట్యాక్స్ కట్టనక్కర్లేదని తెలిపింది.

కొత్తపన్ను విధానంలో వ్యక్తిగత ఆదాయపు పన్ను రేట్లు ఇలా ఉన్నాయి. మూడు లక్షల వరకు ఎలాంటి పన్నూ లేదు. రూ.3 లక్షల నుంచి రూ.7 లక్షల వరకు వ్యక్తిగత ఆదాయం ఉన్నవారికి 5 శాతం వరకు పన్ను వర్తిస్తుంది. అదేవిధంగా రూ. 7 లక్షల నుంచి రూ.10 లక్షల వరకూ 10 %, రూ. 10 లక్షల నుంచి రూ.12 లక్షలు వరకు 20 %, రూ.15 లక్షల కంటే ఎక్కువ ఆదాయం ఉన్నవారికి 30 శాతం మేర పన్ను వర్తించనున్నట్లు విత్త మంత్రి తన బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు. ఇక స్టాండర్డ్ డిడక్షన్ రూ.50 వేల నుంచి రూ.75 వేలకు పెంచినట్లు స్పష్టం చేశారు.

**తగ్గనున్న బంగారం, వెండి ధరలు**

బంగారం, వెండితో పాటు మొబైల్ ఫోన్ల ధరలు కూడా తగ్గనున్నాయి. మొబైల్ ఫోన్లు, మొబైల్ సంబంధిత విడి విభాగాలపై కస్టమ్ డ్యూటీని 15 శాతం తగ్గిస్తున్నట్లు మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఇవాళ లోక్‌సభలో బడ్జెట్ ప్రవేశ పెట్టిన ఆమె మాట్లాడుతూ.. బంగారం, వెండిపైన కస్టమ్స్ సుంకాన్ని ఆరు శాతం తగ్గిస్తున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. ఈకామర్స్‌పై టీడీఎస్‌ను కూడా తగ్గించారు. ఆరు నెలల్లో కస్టమ్స్ సుంకం విధానాన్ని సమగ్రంగా సమీక్షించాలని నిర్ణయించినట్లు మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. 1961 నాటి ఆదాయ పన్ను చట్టాన్ని కూడా సమగ్రంగా రివ్యూ చేయనున్నట్లు మంత్రి ప్రకటించారు.

**అమరావతికి రూ.15 వేల కోట్లు**

కేంద్ర ప్రభుత్వంలో కీలకంగా ఉన్న ఏపీకి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలమ్మ ఈసారి బడ్జెట్‌లో వరాల జల్లు కురిపించారు. విభజన తర్వాత ఆర్థికంగా నష్టపోయిన రాష్ట్రానికి ఆర్థిక సాయం ప్రకటించి చేయూత అందించారు. రాజధాని అమరావతి అభివృద్ధికి రూ.15 వేల కోట్ల ఆర్థిక సాయం ప్రకటించారు. అవసరాన్ని బట్టి భవిష్యత్తులో మరిన్ని అదనపు నిధులు ఇస్తామని స్పష్టం చేశారు. అలాగే, పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేయడానికి పూర్తిగా సాయం చేస్తామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్, రైతులకు పోలవరం జీవనాడి అని.. భారత ఆహార భద్రతకు పోలవరం ఎంతో కీలకమైనదని చెప్పారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం వెంటనే జరిగేలా చూస్తామన్నారు.





# రియల్ రంగానికి ఊతం

- మౌలిక, గృహ నిర్మాణ రంగాలకు బడ్జెట్‌లో ప్రాధాన్యత
- రియల్ ఎస్టేట్ అభివృద్ధికి అనుకూలంగా కేంద్ర బడ్జెట్
- కేంద్ర బడ్జెట్‌పై క్రెడాయ్ హైదరాబాద్ అభిప్రాయం

**విశాలభారతి, హైదరాబాద్ :** రియల్ ఎస్టేట్ రంగాన్ని మరింత అభివృద్ధి చేసేలా, ఈ రంగంలో మరిన్ని పెట్టుబడులకు ఊతమిచ్చేలా ఉందని క్రెడాయ్ హైదరాబాద్ అభిప్రాయపడింది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూ. 48లక్షల కోట్ల బడ్జెట్ ప్రతిపాదనలను స్వాగతిస్తున్నట్లుగా వెల్లడించారు. ఈ మేరకు విడుదల చేసిన పత్రిక ప్రకటనలో బడ్జెట్‌లో ఉన్న ముఖ్యమైన విషయాలను క్రెడాయ్ హైదరాబాద్ ప్రెసిడెంట్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ జగన్నాథరావు స్పందించారు. మౌలిక వసతులు, గృహ, నిర్మాణ, రెవెన్యూ రంగంలో డిజిటైలేషన్ వంటి అంశాలన్నీ కూడా రియల్ ఎస్టేట్ రంగానికి సహకరిస్తాయన్నారు. దేశ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే మౌలిక వసతులకు ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. అదేవిధంగా పట్టణాభివృద్ధి, రెవెన్యూ సంస్కరణలన్నీ కూడా పరోక్షంగా రియల్ ఎస్టేట్ రంగాన్ని మరింత అభివృద్ధి చేయడానికి సాయపడుతాయని తెలిపారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 ద్వారా పట్టణ ప్రాంతాల్లో నివాసం ఉండే పేద, మధ్యతరగతి వర్గాలకు చెందినవారికి రూ. 10లక్షల కోట్లతో సొంతింటి కలను సాకారం చేసుకునే వీలు దొరుకుతుందన్నారు. అదేవిధంగా పన్ను రేట్ల సరళీకరణ, క్యాపిటల్ గెయిన్ పన్ను, ఆస్తి విలువ సూచికల సవరణ వంటి అంశాలు రియల్ ఎస్టేట్ రంగం పురోగమనంలో సాగేందుకు తోడ్పడుతాయని జనరల్ సెక్రటరీ జగన్నాథరావు వివరించారు. ముఖ్యంగా పన్ను రేట్ల తగ్గింపు హైదరాబాద్ నగర రియల్ ఎస్టేట్ రంగంపై సానుకూల ప్రభావం చూపుతుదని తెలిపారు. హైదరాబాద్‌బెంగుళూరు పారిశ్రామిక కారిడార్‌తో రియల్ ఎస్టేట్ రంగంలో మరిన్ని పెట్టుబడులు పెరుగుతాయని ప్రకటనలో వివరించారు.

**అఫర్డబుల్ ఇండ్లపై గంపెడాశలు..**

అయితే పేద, మధ్యతరగతి వర్గాలకు సొంతింటి కలలను సాకారం చేసేలా కేంద్రం అఫర్డబుల్ ఇండ్లకు ప్రోత్సాహకాలపై దృష్టి పెట్టకపోవడంపై క్రెడాయ్ హైదరాబాద్ స్పందించింది. పన్ను రాయితీలు, ప్రోత్సాహాలతో సామాన్యుడిని ఆకట్టుకునేలా ఎలాంటి ప్రకటన రాలేదనీ, పూర్తి స్థాయి బడ్జెట్‌లో అపర్డబుల్ సెగ్మెంట్లను కేంద్రం పరిగణనలోకి తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 కింద పట్టణ ప్రాంతాల్లో సొంతింటి కొనుగోళ్లపై సహకారం అందిస్తున్న... తక్కువ ధరలో నిర్మించే ప్రాజెక్టులకు కేంద్రం నుంచి ప్రోత్సాహకాలనిస్తే బిల్డర్లు, కొనుగోలుదారులకు లబ్ధి చేకూరుతుందని స్పష్టం చేశారు. బడ్జెట్‌కు స్వాగతించినా... ఆఫర్డబుల్ ఇండ్ల విషయంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేశారు.

# కన్నతండ్రిగా బాధ ఉండదా?

మొదటిపేజీ తరువాయి

చేసే పనిలో ఉన్నారు. శాంతి భద్రతలు ఎందుకు అదుపుతప్పుతాయి? ఎక్కడో ఉన్న వారిని నేతలను చేస్తే.. పదవులు వచ్చాక పార్టీని వీడుతున్నారు. పార్టీ వదిలి వెళ్లే వారి గురించి ఆలోచించాల్సిన అవసరం లేదు" అని పార్టీ ఎమ్మెల్యేలతో కేసీఆర్ అన్నారు. శాసనమండలిలో బీఆర్ఎస్ పక్ష నేతగా మధుసూదనాచారిని ప్రకటించారు.

**ఎల్పీ మీటింగ్‌కు ఐదుగురు ఎమ్మెల్యేలు డుమ్మా**

కేసీఆర్ అధ్యక్షతన జరుగుతోన్న ఈ కీలక భేటీకి ఐదుగురు గులాబీ పార్టీ ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎమ్మెల్సీలు డుమ్మా కొట్టారు. ప్రస్తుతం బీఆర్ఎస్‌కు 28 మంది ఎమ్మెల్యేలు ఉండగా అందులో ఐదుగురు ఎల్పీ సమావేశానికి గైర్హాజరయ్యారు. జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్య రావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుళ్ళ పద్మారావు గౌడ్,



సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్సీలు చల్లా వెంకటరామిరెడ్డి, గోరేటి వెంకన్న, వెంకట్రాంరెడ్డి ఎల్పీ మీటింగ్‌కు అటెండ్ అవ్వలేదు. ఎల్పీ సమావేశానికి సంబంధించిన సమాచారాన్ని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ముందుగానే అందించినప్పటికీ వీరు హాజరుకాకవపోవడం గులాబీ పార్టీలో హాట్ టాపిక్‌గా మారింది.



# తెలంగాణకు గుండు సున్నా

మొదటిపేజీ తరువాయి

గుండు సున్నా అంటూ ఎద్దేవా చేశారు. లోక్‌సభలో గులాబీకండువా ఉండి ఉంటే.. ఇప్పుడు పరిస్థితి వేరేలా ఉండేదన్నారు. ప్రాంతీయ శక్తులు బలంగా ఉంటే.. యాచించి కాదు, శాసించి డిమాండ్లు సాధించుకోగలమన్నారు. 16మంది ఎంపీలతో చంద్రబాబు కేంద్రాన్ని శాసిస్తున్నారు.. రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంటే.. తెలంగాణ 16మంది ఎంపీలు నోరు మెదపలేదు అంటూ కేటీఆర్ మండిపడ్డారు.

**కొన్ని రాష్ట్రాలకే పెద్దపీట**

తెలుగు కోడలు నిర్మలా సీతారామన్ తెలంగాణ రాష్ట్రానికి కూడా ఏమైనా భారీగా బడ్జెట్ లో నిధులు కేటాయిస్తారని ఆశించామని.. దక్కింది శూన్యమని కేటీఆర్ పేర్కొన్నారు. రూ. 48 లక్షలు ఇరవై ఒక్కవేల కోట్లతో బడ్జెట్ పెట్టినప్పటికీ కేవలం కొన్ని రాష్ట్రాలకు మాత్రమే పెద్దపీట వేశారన్నారు. బడ్జెట్ మొత్తంలో తెలంగాణ ప్రస్తావన లేకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో దాదాపు 35 హామీల పైన నిర్ణయం తీసుకోవాలని గతంలో కేసీఆర్ కేంద్రానికి విజ్ఞప్తి చేశారు.. అనేకసార్లు అభ్యర్థిస్తూ లేఖలు కూడా రాశామని పేర్కొన్నారు. ములుగు యూనివర్సిటీకి అదనపునిధులు, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ.. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఊసే లేదన్నారు. రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఎన్నిసార్లు అడిగినా పట్టించుకోలేవటం లేదన్నారు. ఐఐఎం సహా నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ వంటి కేంద్ర జాతీయ సంస్థలను ఇవ్వమని తాము కోరినప్పటికీ ఒక్కటి కూడా ఇవ్వలేదన్నారు.

**తెలంగాణ ప్రజలు ఆలోచించాలి**

తెలంగాణ నుంచి ముంబై నాగపూర్, బెంగళూరు చెన్నై వంటి మార్గాల్లో పారిశ్రామిక కారిడార్లకు నిధులు అడిగినప్పటికీ వాటి గురించి స్పందన లేదని కేటీఆర్ పేర్కొన్నారు. మెగా పవర్ లూమ్ క్లస్టర్ తో పాటు నూతన హ్యాండ్లూమ్ క్లస్టర్ ఏర్పాటు చేయాలని అడిగిన కూడా కేంద్రం స్పందించలేదన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి, మంత్రులు వెళ్లి ఢిల్లీలో అడిగిన వాటిని కూడా పట్టించుకోలేదన్నారు. తెలంగాణలో 16 స్థానాలను బీజేపీ, కాంగ్రెస్ వంటి జాతీయ పార్టీలకు ఇస్తే ఏం జరిగిందో తెలంగాణ ప్రజలు ఆలోచించాలని.. 16 స్థానాలు ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు, బీహార్ కి దక్కిన నిధులను చూసైనా తెలంగాణ ప్రజలు ఆలోచన చేయాలని కేటీఆర్ సూచించారు. స్వీయ రాజకీయ అస్తిత్వమే తెలంగాణకు శ్రీరామ రక్ష అన్న విషయాన్ని అర్థం చేసుకోవాల్సిన అవసరముందన్నారు. ఎందుకు ప్రాంతీయ శక్తులను బలోపేతం చేసుకోవాలో మరోసారి ఈ ఘటన తెలియజేస్తోందని తెలిపారు.

**గులాబీ ఎంపీలు ఉంటేనా?**

పార్లమెంట్లో కూర్చున్న బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు కేంద్ర మంత్రులు ఒక్క మాట కూడా పార్లమెంట్లో మాట్లాడలేదని కేటీఆర్ పేర్కొన్నారు. ఇదే గులాబీ కండువా కప్పుకున్న ఎంపీలు పార్లమెంట్లో గనుక ఉంటే కేంద్ర వ్యతిరేక వైఖరిని గట్టిగా వ్యతిరేకించే వాళ్లని.. ఆంధ్రప్రదేశ్‌కి నిధులు ఎక్కువ ఇచ్చినందుకు తమకు ఏం బాధ లేదన్నారు. సోదర రాష్ట్రంగా వారికి వచ్చిన కేటాయింపుల పైన, వారు బాగుండాలని కోరుకుంటున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ కు బీహార్ కి మాత్రమే ఇచ్చి మిగిలిన 26 రాష్ట్రాలను చిన్న చూపు చూడడం నిజంగా బాధాకరమంటూ కేటీఆర్ పేర్కొన్నారు.

# అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూర్చే బడ్జెట్

మొదటిపేజీ తరువాయి

శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి. దేశ యువతకు పెద్దపీట వేసిందని కొనియాడారు. తెలంగాణకు కేంద్రం ఏం ఇచ్చిందో రేవంత్ రెడ్డినే అడగాలన్నారు. రేవంత్ రెడ్డి అతని గురువు చంద్రబాబును చూసి నేర్చుకోవాలని ఎద్దేవా చేశారు. మోదీతో ఎలాంటి అర్జీలు, విన్నపాలు చేసుకున్నారో రేవంత్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాలు నడపలేని స్థితిలో ఉందని ఏలేటి మహేశ్వర్ రెడ్డి ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ తరహాలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుందని ఆక్షేపించిన ఆయన అసెంబ్లీని నాలుగు రోజులు నడపడం అప్రజాస్వామికమని మండిపడ్డారు. బీఏసీ సమావేశంలో 18రోజులు సభ నడపాలని కోరడంతో పాటు 18అంశాలు స్పీకర్ దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తోందని విమర్శించారు.





## సాడి స్వాతంత్ర రెడ్డి జ్ఞాపకార్థం సాయి భోజన్

**బెల్లంపల్లి విశాల భారతి** ప్రముఖ పాల వ్యాపారవేత్త, బెల్లంపల్లి కరీంనగర్ డెయిరీ సి అండ్ ఎఫ్, భూద కలాన్ షిరిడి సాయిబాబా ఆలయ విగ్రహ దాత, సేవా తత్పరుడు, తమ ట్రస్టు నిత్య దాత సాడి స్వాతంత్ర రెడ్డి చిన్న కర్మ సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం మధ్యాహ్నం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్టు వ్యవస్థాపకుల ఆర్థిక సహకారంతో గర్భిణులకు బాలింతలకు, డయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి తెలిపారు. బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సంప్రదించాలని కోరారు. ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు జేరిపోతుల చంద్రకళ, సేవకులు ఈగురపు భాస్కర్, కాడపాక మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఉత్పత్తిదారుల సంఘాలతోనే రైతులకు ప్రయోజనాలు

- రైతుల ఐక్యతతోనే అధిక లాభాలు*
- ఎఫ్ పివోలకు నాబార్డు సహకారం ఎల్లప్పుడు ఉంటుంది
- నాబార్డు ఏజీఎం చంద్రశేఖర్
- మార్కెటింగ్ పై దృషి సారిస్తే రైతు ఆదాయం రెట్టింపు
- మరిపెడ ఏవో వీరాసింగ్
- లచ్చతండాలో శ్రేయోభిలాషి రైతు ఉత్పత్తిదారుల విత్తన, మందుల దుకాణం ప్రారంభం



**మరిపెడ, విశాలభారతి:**
రైతు ఉత్పత్తిదారుల సంఘాలతో రైతులకు లాభం చేకూరుతుందని నాబార్డు ఏజీఎం చంద్రశేఖర్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం లచ్చాతండా గ్రామంలో నాబార్డు సహకారంతో స్పందన సొసైటీ ద్వారా శ్రేయోభిలాషి రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ ఎఫ్ పివో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫెర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్, సీడ్స్ దుకాణాన్ని మరిపెడ మండల వ్యవసాయ అధికారి వీరాసింగ్, స్పందన సొసైటీ వ్యవస్థాపకులు సోమయ్యలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ఏర్పాటు చేసుకుంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. సంఘాల ద్వారా నాణ్యమైన విత్తనాలు, ఎరువులు లభించే అవకాశం ఉంటుందన్నారు. రైతులు పండించిన పంటలను సంఘాల ద్వారా మార్కెటింగ్ చేసుకుంటే అధిక ఆదాయం పొందవచ్చని తెలిపారు. రైతులందరూ ఐక్యమత్యంగా ఉంటేనే అధిక లాభాలు గడించే అవకాశం ఉంటుండన్నారు. రైతులు ఐక్యమత్యంతో ముందుకు కొనసాగడం ద్వారా ఎటువంటి నష్టాలు ఉండవని లాభాలను అధికంగా చవిచూడవచ్చనని తెలిపారు. రైతు స్థాయిలో విత్తనోత్పత్తి చేపట్టి మార్కెటింగ్ పైన దృష్టి సారిస్తే రైతు ఆదాయం రెట్టింపు అవుతుందన్నారు. రైతులు కేవలం ఉత్పత్తి మీదనే కాకుండా విలువ ఆధారిత ఉత్పత్తులు వాటి మార్కెటింగ్ పై దృష్టి సారించాలని తెలిపారు. రైతులు సంఘంగా ఏర్పడి ఎఫ్ పివో తయారు కావడం అభినందనీయమన్నారు. మారుమూల తండాలో రైతులు సంఘటితం కావడం, రైతులకు కావలసిన ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు ఒకేచోట కొనుగోలు చేసుకోవడం, మంచి పంటలు పండించుకోవడం, మంచి గిట్టుబాటు ఎఫ్ పివో ద్వారా అమ్ముకోవడం జరుగుందన్నారు. నాబార్డు ద్వారా రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు అందుతున్న పథకాలను రైతులకు వివరించారు. గ్రామ ఎఫ్ పివోలకు నాబార్డు సహకారం ఎల్లప్పుడు ఉంటుందన్నారు.

**మార్కెటింగ్ పై దృష్టి సారిస్తే రైతు ఆదాయం రెట్టింపు:**
**ఏవో వీరాసింగ్**
మార్కెట్ ను బట్టి పంటలను సాగు చేయడం ద్వారా ఉత్పత్తులను అధిక ధరలకు విక్రయించుకునే అవకాశం ఉంటుందని, నాణ్యమైన వస్తువులకు రేటు ఎప్పుడు ఉంటుందని మండల వ్యవసాయ శాఖ అధికారి వీరాసింగ్ అన్నారు. రైతులు రెగ్యులర్ గా వేసే పంటలు కాకుండా పండ్లు, కూరగాయాలు, తదితర పంటలు పండించి మార్కెటింగ్ పై దృష్టి సారిస్తే రైతు ఆదాయం రెట్టింపు అవుతుందని సూచించారు. పంటల ఉత్పత్తుల విక్రయాలతో పాటు వ్యవసాయానికి సంబంధించి ప్రభుత్వం అమలు చేసే పథకాల ద్వారా లబ్ది పొందాలన్నా భవిష్యత్తులో రైతు ఉత్పత్తిదారుల సంఘాలు కీలకం కానున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రగతి జిల్లా మాజీ కోర్డినేటర్ మేకల కృష్ణయ్య, శ్రేయోభిలాషి ఎఫ్పివో ఈసీవో గుగులోతు నరేందర్, పాలకవర్గం సభ్యులు లక్ష్మణ్, పాప్ లాల్, రెడ్డి, తిరుపతి, దేవిదాస్, రామలక్ష్మి, రాము కుమార్, కీమా, జామ, రమేష్, బాలాజీ, బాలు, వివిధ ఎఫ్ పివోల సీఈవోలు, ఏడెల్లి పరశురాములు, బుచ్చిమల్లు, లింగయ్య, పర్షయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ కు తీవ్ర అన్యాయం

- బాబూ మహాజన్ బిఆర్ఎస్ నాయకులు



**అడ్డకుడు, విశాలభారతి:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ కు ఎలాంటి బడ్జెట్ ను కేటాయించకపోవడం తీరని అన్యాయం టిఆర్ఎస్ జిల్లా నాయకుడు బాబు మహాజన్ అన్నారు. మండల కేంద్రంలోని మంగళవారం విలేకరు సమావేశంలో మాట్లాడుతూ కేవలం హైద్రాబాద్ బెంగుళూర్ హైవే విస్తరణకు మాత్రమే బడ్జెట్ కేటాయించారు . బయ్యారం స్టీల్ ప్లాంట్, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ,జాతీయ రహదారుల పెంపు, రంగారెడ్డి ,పాలమూరు ప్రాజెక్టు జాతీయ హోదా , హ్యాండ్లుము పార్క్ ,సిల్క్ పరిశ్రమలు,కొత్త రైల్వే ట్రాక్స్ , ఇతర ఏ అంశాలు మీద ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వలేదు అని వాపోయారు. ఈ రోజు కేటాయించిన కేంద్ర బడ్జెట్ ఎన్డీఏ ప్రభుత్వ మిత్రులు అయిన టీడీపీ , జేడీయూ కోసం మాత్రమే బడ్జెట్ ప్రవేశ పెట్టినట్లు ఉందని బడ్జెట్ లో బీహార్ , ఆంధ్ర ప్రదేశ్ కు మాత్రమే ప్రాధాన్యత ఉన్నదని ఇతర రాష్ట్రాలకు తక్కువగా తెలంగాణ రాష్ట్రానికి ఎలాంటి ప్రాధాన్యత లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం గురించి పార్లమెంట్ లో మాట్లాడే ఒక్కనాయకుడు లేకపోవడం ఈ నిర్లక్ష్యానికి కారణం , పార్లమెంట్ లో ఉన్న ఎంపీ లు అందరూ వల్ల పార్టీ అధినాయకుల మెప్పు పొందనికి మాత్రమే మాట్లాడుతున్నారని , స్వరాష్ట్ర ప్రయోజనాలకోసం మాట్లాడే నాయకుడు లేకపోవడమే తీవ్ర అన్యాయాని అన్నారు.



## క్యాన్సర్ రోగులకు అన్నదానం

- అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్
- డా" ఎస్ఎంహుస్సేని

**హైదరాబాద్, విశాలభారతి:**
అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, టీఎన్జీవోస్ కేంద్ర సంఘ ప్రధాన కార్యదర్శి డా" ఎస్ఎంహుస్సేని (ముజీబ్) ఆధ్వర్యంలో మెహదీ నవాబ్ జంగ్ క్యాన్సర్ ఆసుపత్రి ఆవరణలో టీఎన్జీఎస్ కేంద్ర సంఘ అధ్యక్షులు మారం జగదీశ్వర్, కేంద్ర సంఘ అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకట్, కొత్తగూడెం అధ్యక్షుడు రామారావు సమక్షంలో సుమారు 600 నిరుపేద రోగుల సహాయకులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జగదీశ్వర్ మాట్లాడుతూ ప్రతినెల పేదలకు అన్నదానం చేయడం ముజీబ్ కి దేవుడు ఇచ్చిన వరం. ఇంత చక్కటి వాతావరణంలో కీర్తిశేషులైన తల్లిదండ్రుల పేరు మీద ప్రతి నెల సేవా కార్యక్రమం నిర్వహించడం పై మనసారా ప్రశంసించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్.విక్రమ్ కుమార్, జిల్లా నాయకులు కేఆర్ రాజ్ కుమార్, హరిబాబు, వైదీక్ శాస్త్ర, శ్రీధర్ నాయుడు, ఏపీఆర్ఓ మొహమ్మద్ వహీద్, ఆసుపత్రి సభ్యులు శివకుమార్, శేఖర్, పబ్లిక్ గార్డెన్ అధ్యక్షులు ముహమ్మద్ మొయినుద్దీన్ పాల్గొన్నారు.



## శాతవాహన కాలనీవాసుల సమస్యలు పరిష్కరిస్తాం

- ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

**శేరిలింగంపల్లి, విశాలభారతి:** హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హెచ్ఎంటి శాతవాహన నగర్ కాలనీ వాసులు పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని ఆయన నివాసంలో మంగళవారం కలిసి కాలనీవాసులు వినతిపత్రం అందజేశారు.ఈ మేరకు హెచ్ఎంటి,శాతవాహన నగర్ కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీలో కనీస మౌలిక వసతులైన రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వీజీ లైట్లు మంచినీళ్ల సదుపాయాలను కల్పించాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ కాలనీ వాసులు పైన పేర్కొన్న సమస్యలు ఎమ్మెల్యే గాంధీ వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని కోరారు. కాలనీలో నెలకొన్న పలు సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని,అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరలోనే పూర్తి చేస్తామని, చెప్పారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు అందె నర్సింహ,చీఫ్ ఉపాధ్యక్షులు శ్రీనివాసరావు,ఉపాధ్యక్షులు సీతారాముడు, జనరల్ సెక్రెటరీ యాదిరెడ్డి,ట్రెజరర్ మదన్మోహన్,పూర్వ జనరల్ సెక్రెటరీ కృష్ణమూర్తి, పూర్వ జాయింట్ సెక్రెటరీ వెంకట్రామిరెడ్డి,బాబు రావు, సత్యనారాయణ,రామనాథమ్, ప్రకాష్,శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.



## బ్లడ్ డొనేషన్ క్యాంపు నిర్వహణ

**శాలిగౌరారం, విశాలభారతి:** మండల కేంద్రంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలో బ్లడ్ క్యాంప్ ను యువజన కాంగ్రెస్ నాయకులు వేముల భరత్ రాజ్ ,ఎన్ ఎస్యుఐ నాయకులు మిర్యాల సాయి, ఇట్టి కార్యక్రమానికి సహకరించి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు,అనుబంధ సంఘాల అధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్యూఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వెదిరె చలమరెడ్డి ప్రథమ వర్ధంతి సభను విజయవంతం చేయండి

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:** మలిదశ తెలంగాణ ఉద్యమంలో నాయకత్వం వహించిన తెలంగాణ జేఏసి రంగారెడ్డి జిల్లా చైర్మన్ వెదిరె చలమరెడ్డి ప్రథమ వర్ధంతి సభ ఈ నెల 28 న ఉదయం పదిన్నర గంటలకు ఇబ్రహీంపట్నంలోని భారత్ కన్వెన్షన్ హాల్ లో నిర్వహిస్తునట్టు తెలంగాణ ఉద్యమకారుల వేదిక నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ జెఏసి చైర్మన్ కోదండరామ్ సభ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వేదిక నాయకులు మాట్లాడుతు చలమారెడ్డి వర్ధంతి సభలో తెలంగాణ వాదులందరు పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల వేదిక నాయకులు లాలగారి జంగయ్య, రమేష్, రవీందర్, నిరంజన్, యండి. మూజిబ్, యండి. గౌస్ తదితరులు పాల్గొన్నారు.



## పీఓడబ్ల్యూ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

**ఆలేరు, విశాలభారతి:** ప్రగతిశీల మహిళా సంఘం(పీఓడబ్ల్యూ) యాదాద్రి భువనగిరి జిల్లా నూతన అధ్యక్షులుగా యాదగిరిగుట్ట మండలం చిన్న గౌరాయపల్లి గ్రామానికి చెందిన కొంగర ప్రమీల, ప్రధాన కార్యదర్శి ఆలేరు మండలం మందనపల్లి గ్రామానికి చెందిన ఆర్.సీత లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితో పాటు,జిల్లా ఉపాధ్యక్షులుగా పద్మ శశిరేఖ, చిర బోయిన భద్రమ్మ,సహాయ కార్యదర్శులు గా తమ్మడి మాధవి, సుంకె సుగుణమ్మ, కోశాధికారిగా బర్మ సుజాత,జిల్లా కార్యవర్గ సభ్యులుగా తమ్మడి ఉమా మహేశ్వరీ,గడ్డం పద్మ, చిర బోయిన లక్ష్మి, గుదే సత్తెమ్మ,పాకాల సరిత, బేజాడి వినోద, కొమ్మిడి లత లుఎన్నికయ్యారు. ఆలేరులో జరిగిన పీఓడబ్ల్యూ జిల్లా 7వ మహాసభలో 13 మంది సభ్యులను జిల్లా కార్యవర్గంలో ఎన్నుకోవడం జరిగిందన్నారు.



## రైతుబీమా దరఖాస్తుల స్వీకరణ

**భీమదేవరపల్లి విశాల భారతి** కొత్తపట్టాదారు రైతులకు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయశాఖ అధికారి ఏఈఓ కమల్ హాసన్ సూచించారు. మంగళవారం మండలంలోని ముల్కనూర్ రైతుకేంద్రంలో ఆయన రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. జూన్ 28 వరకు పట్టా పాస్ బుక్ లు వచ్చిన రైతులు ఇంత వరకు బీమా చేయించుకోని వారు మాత్రమే ఆగస్టు 5లోపు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దానికోసం పాసుపుస్తకం, ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు ,జిరాక్స్ లతో రైతు వేదికలో సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఇది వరకు బీమా చేసుకున్న రైతులు తమ పేర్లను మార్పులు చేర్పులు చేసుకోవచ్చని తెలిపారు.



## సంఘం సభ్యులకు రూ.16 కోట్ల రుణమాఫీ

**భీమదేవరపల్లి విశాల భారతి** మండలంలోని ముల్కనూర్ సహకార గ్రామీణ సంఘంలో 2698 సంఘ సభ్యులకు లక్షలోపు రుణమాఫీ చేసినట్లు సంఘ అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘంలోని లక్ష లోపు సభ్యుల ఖాతాలో 16 కోట్ల 36 లక్షల 16 వేల 94 రూపాయలు జమ చేసినట్లు తెలిపారు. రుణమాఫీ అయిన రైతులకు రుణమాఫీ డబ్బులను నగదు రూపంలో బ్యాంకు అధ్యక్షుడు ప్రవీణ్ రెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా సహకార శాఖ అధికారి నాగేశ్వరరావు, సంఘం జనరల్ మేనేజర్ రామ్ రెడ్డి పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ ప్రజా వ్యతిరేక బడ్జెట్

మట్టిపల్లి సైదులు



**సూర్యాపేట, విశాలభారతి** పార్లమెంట్ లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని ఈ బడ్జెట్ వ్యవసాయ కార్మికులు, గ్రామీణ పేదలకు వ్యతిరేకమైన బడ్జెట్ అని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టి పల్లి సైదులు అన్నారు. ఈ బడ్జెట్ లో కార్పొరేట్ శక్తులను , విదేశీ పెట్టుబడి దారులను సంతృప్తి పరచడం తప్ప దేశంలో ఉన్న ప్రజల కష్టాలను తీర్చే బడ్జెట్ కాదన్నారు.ఆహార ఉత్పత్తి ధరలు 3.8 నుండి 7.5శాతం కు పెరిగాయన్నారు. గత బడ్జెట్ లో ఆహార భద్రతకు 2,12 వేల కోట్ల రూపాయలు కేటాయించిన ప్రభుత్వం. ఈ బడ్జెట్ లో 2000 వేల కోట్ల రూపాయలు తగ్గించిందన్నారు. ఈ కేటాయింపులు చూస్తే ఆహార భద్రతను పూర్తిగా విస్మరించినట్టుగా ఉందన్నారు. నేషనల్ క్రైమ్ బ్యూరో ప్రకారం రైతుల ఆత్మహత్యల కంటే గ్రామీణ పేదల ఆత్మహత్యలు రోజురోజుకు పెరుగుతున్నాయన్నారు.

## నీటి సమస్యను పరిష్కరించండి

**ఆర్మూర్, విశాల భారతి** నందిపేట్ మండలంలోని మాయపూర్ గ్రామంలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉంది. మిషన్ భగీరథ నీళ్లు రాకపోవడంతో గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత రెండు నెలల నుండి మోటర్ పంప్ పాడవడంతో ఇప్పటివరకు రిపేరు చేయడం లేదు. పలుమార్లు అధికారులకు గ్రామంలోని యువకులు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని విమర్శలు ఉన్నాయి. మిషన్ భగీరథ వాటర్ ను ఇంటింటికి ఇవ్వాలని ఆదేశాలు ఉన్నప్పటికీ మాయాపూర్ గ్రామంలో ఇప్పటివరకు అమలు కావడంలేదు. వాటర్ ట్యాంక్ ను శుభ్రపరచడం లేదు. వాటర్ లో చెత్తాచెదారం నాచు వస్తుందని గ్రామస్తులు మొరపెట్టుకుంటున్నారు. ఇకనైనా మండల స్థాయి అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్
బుధవారం,
24.07.2024
హైదరాబాద్





# ఇద్దరు పోలీసులు సస్పెండ్

■ జిల్లా ఎస్ పి సన్ ప్రీతమ్ సింగ్

**పాలకీడు, విశాలభారతి:** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఓ హెడ్ కానిస్టేబుల్,ఓ కానిస్టేబుల్ పై సస్పెన్షన్ వేటుతో సస్పెండ్ కు గురయ్యారు. హోల్లోకి వెళితే ఈ నెల ఆరో తేదీన ఎడపల్లి మండలంలో బ్యాటరీల దొంగతనం జరిగింది. ఇట్టి బ్యాటరీల దొంగతనం కేసు విషయమై స్థానిక పోలీస్ స్టేషన్ హౌస్ కానిస్టేబుల్స్ ఒక వ్యక్తిని తీసుకు వచ్చి విచారణ నిమిత్తం విచారణ చేస్తూ అట్టి రాత్రి అదే పోలీస్ స్టేషన్లో బంధించడం జరిగింది. అట్టి పోలీస్ స్టేషన్లో బంధించబడిన పోలీసులు ఎవరి పనిలో వారు ఉండగా అదే రోజు రాత్రి గుట్టుచప్పుడు కాకుండా చుట్టూ ఉన్న ప్రహరీ గోడ దూకి పారిపోయాడు. అప్పటినుండి పోలీసులు అతని ఆచూకీ కోసం గాలించని ప్రదేశం అంటూ లేదు. తదుపరి అట్టి పారిపోయిన వ్యక్తిని అష్ట కష్టాలు పడి స్థానిక పోలీసులు పట్టుకుని వచ్చి బంధించి హుజూర్నగర్ కోర్టుకు రిమాండ్ కు పంపించడం జరిగింది. ఇలా స్టేషన్లో బంధించిన ఒక వ్యక్తి పారిపోవడం గరిడేపల్లి పోలీసుల పై పలు అనుమానాలు విమర్శలు వెల్లువెత్తాయి. ఆ సమయంలో డ్యూటీ నిర్వహించిన కానిస్టేబుల్స్ విధి నిర్వహణలో నిర్వహణలో అలసత్వం వహించిన హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ ను కానిస్టేబుల్ శ్రీనులపై విచారణ జరిపి విధుల్లో నిర్లక్ష్యం వహించిన వారిపై సన్ ప్రీత్ సింగ్ వీరిని విధుల నుంచి సస్పెండ్ చేస్తున్నట్టు గరిడేపల్లి ఎస్ఐ ఈట సైదులు విలేఖరుల సమావేశంలో పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.

# తెలంగాణకు కేంద్ర బడ్జెట్‌లో మొండి చేయి



**సైదాపూర్, విశాల భారతి** తెలంగాణకు కేంద్ర బడ్జెట్ లో మొండి చేయి చూపడం అత్యంత బాధాకరం అని, అదే బి ఆర్ ఎస్ ఎంపీలు ఉంటే నిధులు విషయంలో వేరే విదంగా ఉండేది అని సైదాపూర్ మండలం బి ఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియ కన్వీనర్ చల్లూరి రాజు పేర్కొన్నారు. మంగళవారం సైదాపూర్ మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ బిజెపి ఎంపీలు ఏమి చేస్తున్నారని.. కేంద్ర పదవులు ఇవ్వగానే సరిపోయిందా.. అదే బి ఆర్ ఎస్ పార్టీ కి 10సీట్లు ఇస్తే ఎలా ఉండేది అని ప్రజలు ఆలోచించాలి అని అన్నారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతా రామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ ఈ దేశానికా లేక బీహార్, ఆంధ్రప్రదేశ్ లకే పరిమితమా అని అన్నారు. ఆంధ్ర ప్రదేశ్‌లో అమరావతి రూ. 15 వేల కోట్లు, పోలవరం ప్రాజెక్టు, ఉత్తరంధ్ర రాయలసీమ ప్రకాశం ప్రాంతాల అభివృద్ధికి నిధులు. వైజాగ్ చెన్నై ఇండస్ట్రీయల్ ఏర్పాటు బీహార్లో రోడ్లు ప్రాజెక్టులు రూ.26.000 కోట్లు కేటాయించారు. కానీ బిజెపి పార్టీని నమ్మి తెలంగాణ ప్రజలు 8 ఎంపీ స్థానాలు కట్టబెట్టారు. తెలంగాణ నుండి ఇద్దరు కేంద్ర మంత్రిలు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఉన్నప్పటికీ తెలంగాణకు ఎలాంటి నిధులు రాకపోవడం బాధాకరమని ఒక ప్రకటనలో తెలిపారు.



# స్మితా సబర్వాల్ పై చర్యలు తీసుకోవాలి

■ ఎమ్మార్పీఎస్ మాట్ల వెంకటస్వామి

**భీమదేవరపల్లి, విశాల భారతి** వికలాంగులను కించ పరిచే విధంగా ట్విట్టర్లో పోస్ట్ చేసిన ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ పై ప్రభుత్వం శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకట స్వామి డిమాండ్ చేశారు. మండలంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వికలాంగుల మనోభావాలను దెబ్బ తీసేవిధంగా వ్యవహరించిన స్మితాసబర్వాల్ వెంటనే క్షమాపణ చెప్పాలన్నారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలకు సిద్ధపడతామని వారు హెచ్చరించారు. ఇందులో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కండే సుధాకర్ ఉన్నారు.

# సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేస్తే చర్యలు తప్పవు

■ ఎస్సై నవీన్ కుమార్



**అనంతగిరి, విశాలభారతి:** సోషల్ మీడియా వేదికగా తప్పుడు పోస్టులు పెడుతూ అసత్య ప్రచారాలు, వ్యక్తిగత దూషణలు చేసేవారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, కేసులు నమోదు చేస్తామని అనంతగిరి ఎస్సై నవీన్ కుమార్ ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో పోస్టులను, ఫోటోలు, వీడియోలను, వాట్సాప్ స్టేటస్ ద్వారా ఇతరులను కించపరిచిన షేర్ చేసే ముందు పరిశీలన చేయాలని అన్నారు. అది నిజమో కాదో నిర్ధారణ చేసుకోవాలని, వివాదాస్పద మైన పోస్టులకు దూరంగా ఉండాలని గ్రూప్ అడ్మిన్ కుడా పోస్ట్స్ పరిశీలన చేయాలని సూచించారు. అందరు కూడా గ్రామలలో స్నేహపూరిత వాతావరణం కలిగి ఉండాలన్నారు. ప్రతి ఒక్కరు పోస్ట్ చేసే ముందు ఆలోచించి పోస్ట్ చేయాలని, లేనియెడల వారిపైన, గ్రూప్ అడ్మిన్ ల పైన కేసులునమోదు చేస్తామని ఎస్సై నవీన్ కుమార్ హెచ్చరించారు.

# కొత్త రుణాలు మంజూరు చేయాలి

■ జిల్లా కలెక్టర్ హనుమంత్ జండగే



**ఆలేరు, విశాలభారతి:** యాదగిరిగుట్ట యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఏపీజీవీబీ బ్యాంకులను జిల్లా కలెక్టర్ హనుమంత్ జండగే ఆకస్మికంగా సందర్శించి రైతు రుణ మాఫీ, రెన్యువల్ ప్రక్రియలను పరిశీలించారు. రుణమాఫీ అయిన రైతులకు తిరిగి రెన్యువల్ చేయించి పంటల సాగు కోసం కొత్త రుణాలు మంజూరు చేయించాలని సూచించారు. వ్యవసాయ అధికారులు గ్రామసభల ఏర్పాటుతో రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన రుణమాఫీ కోసం వచ్చిన రైతులతో మాట్లాడారు. వారు తీసుకున్న ఋణం, మాఫీ అయిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేసి తిరిగి రుణాలు అందించడం ద్వారా రైతాంగానికి చాలా మేలు జరిగిందని రైతులు సంతోషం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంకు అధికారి శివరామకృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, అధికారులు పాల్గొన్నారు.





# జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో టీయూడబ్ల్యూజే,ఐజెయూ ముందంజ

■ శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో టీయూడబ్ల్యూజె,ఐజెయూ ముందంజలో ఉన్నదని శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం చందానగర్ పీజేఆర్ స్టేడియంలో జరిగిన నియోజకవర్గ యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన ఇండ్ల స్థలాలు, ఇండ్లు, హెల్త్ కార్డులు తదతర హామీలను వెంటనే నెరవేర్చాలన్నారు. ఇంటి స్థలం ఉన్న వారికి ప్రభుత్వం ఇస్తామన్న రూ.5లక్షల ఆర్థిక సాయం పథకాన్ని జర్నలిస్టులకు వర్తింపజేయాలన్నారు. ప్రజల సమస్యలను వెలుగులోకి తెస్తూ ప్రభుత్వానికి వారధిగా నిలుస్తున్న జర్నలిస్టుల జీవితాలలో అంధకారం అలుము కుంటున్నదన్నారు. గురుకులాలలో జర్నలిస్టు పిల్లలకు ప్రత్యేక కోట కేటాయించాలన్నారు. ఈ సమావేశంలో ఐజేయూ నాయకులు ఏండి సలీం పాషా,సీనియర్ జర్నలిస్టులు శ్యామ్, శ్రీనివాస్,తిరుపతి రెడ్డి,సత్యనారాయణ,జిల్ మల్లేష్,అనిల్ రెడ్డి,నగేష్,రాజు,సాద నరేష్, జర్నలిస్టులు పాల్గొన్నారు.




# ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలి

■ నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి

**కురవి, విశాలభారతి:** గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డ్స్, ఆసరా పించన్లు ఇందిరమ్మ ఇల్లు, మంజూరి చేయకుండా తాత్పర్యం చేసిందని వెంటనే నూతన ప్రభుత్వం అర్హులైన వారికి మంజూరీ చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. సిపిఐ కురవి మండల సమితి ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ తో పార్టీ కార్యాలయము నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శనగా వెళ్లి ధర్నా నిర్వహించి కార్యాలయ సూపరెంట్ కు వినతి పత్రం అందజేసి ఈ సందర్భంగా నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గత 8 ఏళ్లుగా తెల్ల రేషన్ కార్డులు అర్హులైన వారికి మంజూరు చేయకుండా ఉండడం వలన అనేక సంక్షేమ పథకాలు ఆయా కుటుంబాలకు అందకుండా పోతున్నాయని, పేదలకు ఇంటి స్థలాలు ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వకపోవడం వలన అనేక కుటుంబాలు ఎదురుచూస్తున్నాయని ధరణి సమస్యలతో రైతులు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారని ధరణి స్థానంలో ప్రత్యామ్నాయ ఏర్పాటు పై త్వరితగతిన ప్రభుత్వం దృష్టి సారించాలని, గత ప్రభుత్వంలా కాకుండా సంక్షేమ పథకాలను పేదలకు అందే విధంగా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని నూతన ప్రభుత్వానికి హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోగుల శ్రీనివాస్ గౌడ్ మండల కార్యదర్శి కరణం రాజన్న, బుర్ర సమ్మయ్య ,తురక రమేష్, బుడమ వెంకన్న ,దూది కట్ల సారయ్య ,కొరియాల వీరన్న, బూర్గుల కృష్ణ, పద్మావతి, జానకి, కందుల మల్లమ్మ , బాదావత్ రాధా తదితరులు పాల్గొన్నారు.



# మండల సమగ్ర అభివృద్ధిపై నిరంతర పోరాటం

**తొర్రూర్, విశాలభారతి:** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ సెంటర్లో జిల్లా సమితి పిలుపుమేరకు జిల్లా సమగ్ర అభివృద్ధికై, పట్టణ కేంద్రంలో నిర్వహించిన నిరసన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలోని వివిధ మండలాల్లో ఉన్న సమస్యలు రైతగా కార్మికుల సమస్యలు కొత్త రేషన్ కార్డ్స్, ఒంటరి మహిళ వృద్ధాప్యం పెన్షన్స్, ఆకాంక్షలు లేకుండా రుణమాఫీ,పోడు భూములు,ఇందిరమ్మ ఇండ్లు తొర్రూరు పట్టణ కేంద్రంలోని నిర్మించి ఉన్న డబల్ బెడ్ రూములు పేదలకు ఇవ్వాలని అంతర్గత రోడ్లు,డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని డంపింగ్ యాడును ఏర్పాటు చేయాలని గ్రీన్ ల్యాండ్ లా పరిరక్షణకై మరియు మున్సిపాలిటీలోని అభివృద్ధి పనులకు విధులు విడుదల చేసి పట్టణ అభివృద్ధికి తోడ్పడలని వారు కోరారు అలాగే ఈనెల 31న జిల్లా సమగ్ర అభివృద్ధికై చలో కలెక్టరేట్ ను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్, సహాయ కార్యదర్శి పేరబోయిన కిరణ్ కుమార్, వ్యవసాయ కార్మిక జిల్లా నాయకులు గణపురం లక్ష్మణ్, సిపి పట్టణ నాయకులు ముద్రబోయిన వెంకన్న, మంగళపల్లి యాకయ్య, బిక్షపతి, వెంకన్నతదితరులు పాల్గొన్నారు.




# అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**తొర్రూరు, విశాలభారతి:** అంగన్వాడి కేంద్రాలను స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అమ్మ బాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని మండలంలోని అమర్ సింగ్ తండా, కర్రె భిక్యా తండా, మంగళ్ సాయి తండాలలో నిర్వహించారు. ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ హపావత్ సురేష్ నాయక్ మాట్లాడుతూ పిల్లలందరినీ అంగన్వాడి సెంటర్లకు పంపించాలని తల్లిదండ్రులను మరియు గ్రామస్తులను ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రీ స్కూల్ కార్యక్రమాలను వినియోగించుకొని పిల్లలకు ఆట పాటల ద్వారా విద్యను అందించడమే అంగన్వాడి యొక్క లక్ష్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కీర్తన,రమేష్, అంగన్వాడీ టీచర్లు వి.భారతి, జె.కమల, జి విజయ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ జన్మదిన వేడుకలు

**మద్దిరాల, విశాలభారతి:** మండల కేంద్రంలో భువనగిరి ఎంపీ చామాల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు యాదవ్ కేక్ కట్ చేసి సీట్లు పంచి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గ అభివృద్ధి కోసం నిత్యం ప్రజలతో మమేకమై ప్రజల అవసరాలకు అనుగుణంగా పనిచేసే నాయకుడు కిరణ్ కుమార్ రెడ్డి అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అమృతమల్లు, జిల్లా కార్యదర్శి బొబ్బిలి వెంకన్న, జిల్లా నాయకులు మాన్సింగ్, మండల నాయకులు వళ్లపు రమేష్, పాలబిందేలా శ్రీను, మల్లారెడ్డి, భిక్షపతి, గ్రామశాక అధ్యక్షులు, కార్యదర్శులు,కార్యకర్తలు తదితరుల పాల్గొన్నారు.

# రైతు బీమా సద్వినియోగం చేసుకోవాలి

■ రైతు బీమా దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం
■ ఆలేరు అగ్రికల్చర్ ఆఫీసర్ దీప్తి



**ఆలేరు, విశాలభారతి:** రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న రైతు బీమా పథకానికి 28 జూన్ 2024 వరకు కొత్తగా పట్టాదార్ పాస్ పుస్తకాలు వచ్చిన ప్రతి రైతు రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని ఆలేరు మండల వ్యవసాయ అధికారి దీప్తి పత్రిక ప్రకటన చేసారు. రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకునే రైతు ఆధార్ కార్డు లో నమోదైన పుట్టిన తేదీని పరిగణలోకి తీసుకొని 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వరకు ఉన్నవారికి మాత్రమే రైతు బీమా వర్తిస్తుందని తెలియజేశారు. దరఖాస్తు ఫారం వెంట పట్టాదార్ పాస్ పుస్తకం. ఆధార్ కార్డ్. నామిని ఆధార్ కార్డు జిరాక్సను జతపరిచి స్వయంగా క్లస్టర్ ఏఈఓ లకు ఆగస్టు 5 వరకు అందజేయాలని సూచించారు. గతంలో బీమా చేసుకున్నరైతులు తమ బీమాలో మార్పులు చేర్పులు చేసుకునే అవకాశం ఈ నెల 30 వరకు ఉందని పేర్కొన్నారు గతంలో బీమా ఉన్నరైతులు తిరిగి దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు.



# గిరిజన సంఘం చైతన్య సదస్సును జయప్రదం చేయండి

**పాలకీడు, విశాలభారతి:** జూలై 30, 31 తేదీల్లో మఠంపల్లి మండల కేంద్రంలో పోడు భూములు సాగు చేసుకుంటున్న గిరిజనులకు హక్కు పత్రాలు ఇవ్వాలి. సూర్యాపేట జిల్లా గిరిజన సంఘం, చైతన్య సదస్సు కు సంబందించిన కరపత్రాలను విడుదల చెయ్యడం జరిగింది.ఈ సందర్భంగా గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు భూక్య పాండు నాయక్ జిల్లా అధ్యక్షులు మాలోత్ బాలు నాయక్ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా గిరిజన సంఘ చైతన్య సదస్సును జయప్రదం చేయాలని వారు కోరారు. అటవీ హక్కుల చట్టం 2006 ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో 11 లక్షల ఎకరాల పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని, అన్ని గిరిజన సంఘాలు ప్రతిపక్ష పార్టీలను కలుపుకొని పోడు భూముల రైతుల ఉద్యమం చేసిన ఫలితంగా టిఆర్ఎస్ ప్రభుత్వం ద్వారా 4,50,000 ఎకరాలకు హక్కు పత్రాలను సాధించుకోగలిగాం కానీ సూర్యాపేట జిల్లాలో 4200 ఎకరాలకు గిరిజనులు దరఖాస్తు చేసుకుంటే కేవలం 83 ఎకరాలకు మాత్రమే భూములకు పట్టాలిచ్చిందని వారు ఆవేదన చెందారు. ఇంకా 40117 ఎకరాలను గత 40 సంవత్సరాలుగా పోడు భూమిని సేద్యం చేసుకొని జీవనం కొనసాగిస్తున్న రైతులకు ఇంకా పట్టాలి ఇవ్వలేదని గతంలో ఈ ఉద్యమంలో కాంగ్రెస్ పార్టీ పాలుపంచుకుందని అధికారుల్లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఈ గిరిజన రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటి యు జిల్లా నాయకులు కందగట్ల అనంత ప్రకాష్, మాజీ సర్పంచ్ గుర్రం ధనమూర్తి,గిరిజన సంఘ నాయకులు బానోతు రాజనాయక్, భూక్య శంకర్ నాయక్,మాలోత్ నాగేశ్వరరావు,లావూరి రాజు నాయక్, సైదా నాయక్,బాణావత్ ప్రత్యా నాయక్,హాతి రామ్ నాయక్, సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# స్వగ్రామానికి చేరిన వినోద్ మృతదేహం




**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గం మెండోరా మండల కేంద్రానికి చెందిన మాకూరి వినోద్ బతుకు దెరువు కోసం బహ్రెయిన్ వెళ్లారు. ఇటివలే దురదుష్టవశాత్తు వినోద్ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ప్రవాస భారతీయుల హక్కుల సంక్షేమ వేదిక అధ్యక్షుడు కోటపాటి నరసింహ నాయుడు మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకువచ్చేందుకు బహ్రెయిన్ లోని తెలుగు కళా సమితి కన్వీనర్ నోముల మురళి, మాకురి గంగాధర్‌కి విజ్ఞప్తి చేశారు. దీంతో మంగళవారం మృత దేహం శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుండి అంబులెన్స్ లో స్వగ్రామానికి చేరినట్లు తెలిపారు. మృతదేహాన్ని మెండోరా కి వచ్చేలా సహకరించినా ప్రతీ ఒక్కరికి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.



## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం ను కలిసిన శామ్యూల్ కార్తీక్

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా ఇటీవల పదవి బాధ్యతలు స్వీకరించిన ప్రితంను కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ కార్యదర్శి శామ్యూల్ కార్తీక్ మంగళవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు .ఈ మేరకు ప్రీతంకు పుష్ప గుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు రవీందర్, వినోద్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## బోనాలు తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబం

- మైసమ్మ పూజలో మాజీ కార్పొరేటర్ సాయిబాబా

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బోనాల పండుగ అద్దం పడుతుందని, తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబం లాంటిదని గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా అన్నారు. డివిజన్ పరిధిలోని మధురనగర్ కాలనీలో బోనాల పండుగ సంబరాలను పురస్కరించుకొని శ్రీ శ్రీ శ్రీ ఎదురుగడ్డల మైసమ్మ తల్లి దేవస్థానంలో గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ సాయిబాబా ముఖ్య అతిధిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బోనాల పండుగకు ప్రత్యేక విశిష్టత ఉందన్నారు. ప్రతి ఒక్కరూ బోనాల పండుగలు ఆనందోత్సవాలతో, సామరస్యంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రామస్తులు రమేష్ గౌడ్, శామ్లెట్ శ్రీనివాస్, నాయకులు గొర్రెంక సతీష్ ముదిరాజ్, దారుగుపల్లి నరేష్,మిద్దెల మల్లారెడ్డి, తిరుమల్లేష్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొనడం జరిగింది



## ఫ్లై ఓవర్లు అండర్ పాస్లు పరిశుభ్రంగా ఉండాలి

- జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**పారిశుధ్ధ్య నిర్వహణ పనులు అత్యంత పకడ్బందీగా జరగాలని వీటిపై ఎటువంటి నిర్లక్ష్యం తగదని శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి అన్నారు. జోన్ పరిధిలోని ప్రతి అండర్ పాస్, ఫ్లై ఓవర్‌పైనా ప్రతి నిత్యం స్వీపింగ్ ప్రక్రియను చేపట్టాలని అవి శుభ్రతకు కేరాఫ్‌గా నిలవాలన్నారు. జోన్ పరిధిలోని ఖాజాగూడ, రాయదుర్గం ,శిల్పావ్యాలీ, టెలికం నగర్, ఇందిరానగర్, రోలింగ్ హిల్స్, ప్రశాంత్‌నగర్, మస్జీద్ బండ సహా పలు ఇతర ప్రాంతాలలో మంగళవారం ఉదయం పారిశుద్ధ్య పనులను జడ్సీ ఉపేందర్‌రెడ్డి తనిఖీ చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారులను స్వీపింగ్ చేసిన వెంటనే పోగయ్యే చెత్తను తొలగించాలని,ఎట్టి పరిస్థితులలో రహదారులపై వదిలివేయవద్దన్నారు. రహదారులకు ఇరువైపులా పేరుకునే ఇసుకను నిత్యం తొలగించాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో చేపట్టే పనులను వైద్యాధికారులు పక్కాగా పర్యవేక్షించాలని,ఎక్కువ సమయం కేటాయించి పరిధి అంతా పర్యటించాలని జడ్సీ ఆదేశించారు. వర్షాకాలం నేపథ్యంలో రహదారులపై నీరు నిలడకుండా చర్యలు తీసుకోవాలని,అనుబంధ విభాగాలకు సమాచారం అందించాలన్నారు.ఐటీ పరిశ్రమలకు వేదికగా ఉన్న శేరిలింగంపల్లి జోన్‌ను పరిశుభ్రతలో ప్రథమ స్థానంలో నిలిపేలా సిబ్బంది చిత్తశుద్ధితో పని చేయాలని జడ్సీ ఉపేందర్‌రెడ్డి స్పష్టం చేసారు. ఆయన వెంట వైద్యాధికారి డాక్టర్ నగేష్ నాయక్ ఉన్నారు.



## స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను కలిసిన అనిల్ కుమార్ యాదవ్

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారబోయిన అనిల్ కుమార్ యాదవ్ మంగళవారం అసెంబ్లీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ మేరకు శేరిలింగంపల్లి నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తామని స్పీకర్ కు అనిల్ కుమార్ వివరించారు.అలాగే నియోజకవర్గానికి అత్యధిక నిధులు కేటాయించాలని, అసంపూర్తిగా మిగిలిన పనులు,చేపట్టాల్సిన పనులపై చర్చించి,వాటి పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు.దీనికి సానుకూలంగా స్పందించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ వెంటనే చర్యలు చేపట్టేలా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తానని తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## దాతల కోసం పసి ప్రాణం ఎదురుచూపులు

- అరుదైన వ్యాధితో బాధపడుతున్న 11 నెలల పసికందు
- ఆపరేషన్ కోసం రూ. 30 లక్షలు
- తమ బిడ్డను కాపాడాలని తల్లిదండ్రుల వేడుకోలు



**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:**కళ్ల ముందు ఆడుకుంటూ తిరుగుతున్న బిడ్డ ఆస్పత్రిలో జీవచ్ఛవంలా పడి ఉండడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరవుతున్నా రు. తల్లిదండ్రులు తమ బిడ్డకు ఏ చిన్న ఆపద కలిగినా విలవిలలాడుతారు. అలాంటిది ఓ చిన్నారి అరుదైన వ్యాధితో బాధపడుతుండటాన్ని ఆ తల్లిదండ్రులు తట్టుకోలేకపోతున్నారు. వైద్యం చేయించే స్థోమత లేకపోవడంతో చిన్నారి ఆరాధ్య , తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదిస్తున్నారు. తమ పాపను బతికించడానికి సాయం చేయాలని తెలిసినవారినల్లా ప్రార్థిస్తున్నారు. ఇది ఇబ్రహీంపట్నం మండలంలోని పోల్కంపల్లిలో రాజ శేఖర్ తేజశ్రీ దంపతుల పరిస్థితి, గ్రామానికి చెందిన రాజశేఖర్ తేజశ్రీ లకు ఆరాధ్య అనే 11 నెలల కూతురు ఉంది. రాజశేఖర్ ఆటో నడిపి జీవనం సాగిస్తుంటాడు. వీరి కూతురు గత కొద్దిరోజు లుగా అనారోగ్యానికి గురయ్యింది. ఆస్ప త్రులు తిప్పగా "బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంటేషన్" చేయాలని వైద్యులు సూచించారు. ఆపరేషన్ కోసం దాదాపు రూ.30 లక్షలకు పైగా ఖర్చు అవుతుందనీ చెబుతున్నారు. తల్లితండ్రులు దిక్కుతోచని స్థితిలో సాయానికి ఆర్థిస్తున్నారు. లేదంటే పాపకు జీవప్రక్రియ మందగించి క్రమంగా ఆరోగ్యం క్షీణిస్తుంది. వీలైనంతా త్వరగా ఆపరేషన్ చేస్తే పాప ప్రాణాలతో దక్కుతుందని వైద్యులు చెప్పారు.
ప్రభుత్వ ఆస్పత్రుల్లో చికిత్స చేయలేమని చెప్పడంతో ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయించారు. . మానవతావాదులు స్పం దించాలని కోరుతున్నారు. దాతలు సహకరిస్తే తప్పకుండా తమ బిడ్డ ప్రాణాలు కాపాడవచ్చని దంపతులు వేడుకుంటున్నారు. గూగుల్ పే, ఫోన్ పే నంబరు 95157 67104 అందుబాటులో ఉంటుందని తెలిపారు. పాన్నాల రాజశేఖర్ అకౌంట్ నంబరు 138912010004334, యూనియన్ బ్యాంక్ ఇబ్రహీంపట్నం బ్రాంచ్ నగదు జమ చేసి తమ పాప ప్రాణాలు కాపాడాలని వేడుకుంటున్నారు.

## నైపుణ్యం పేరుతో కార్పొరేట్ కుట్ర

- 3.06 శాతం నిధులు విద్యారంగానికి సరిపోవు
- ఉన్నత విద్యను అభ్యసించే వారికి 3 శాతం వడ్డీని ఎత్తివేయాలి



**భద్రాచలం, విశాలభారతి:** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర అన్యాయాన్ని నిరసిస్తూ రేపు జిల్లా వ్యాప్త నిరసనలకు పిలుపునిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు యస్. భూపేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపులు విద్యార్థి లోకానికి తీవ్ర నిరాశ మిగిల్చాయనీ, యువతకు ఉపాధి, నైపుణ్యానికి పెద్ద పీట పేరుతో కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ అవసరాలను తీర్చే మానవ వనరులను తయారు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోంది, వృత్తి విద్యా కోర్సులను ప్రోత్సహించడం నూతన జాతీయ విద్యా విధానంలో భాగమేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో దేశంలో 1000 ఐటీఐ లను అభివృద్ధి చేసి, కోర్సుల కంటెంట్ కార్పోరేట్ అవసరాలకు తగ్గట్టుగా మార్చి, కార్పోరేట్ కంపెనీల సహకారంతో రానున్న ఐదు సంవత్సరాలలో 20 లక్షల మంది యువతను నైపుణ్యవంతులుగా చేసి ఉపాధి కల్పిస్తామని కేంద్రం చెబుతోందన్నారు. 3 శాతం వడ్డీతో ఉన్నత విద్యను అభ్యసించే వారికి 10 లక్షల రూపాయలు, లక్ష మంది విద్యార్థులకు ఇవోచర్లు అందించనున్నట్లు చెబుతున్న ప్రభుత్వం రుణాలకు అర్హత సాధించేందుకు నిర్దిష్టమైన ప్రమాణాలేంటో తెలిపాలన్నారు.



## పెద్ద వాగు గండి బిఆర్ఎస్ తప్పిదమే

- గోదావరి ముంపుకు శాశ్వత పరిష్కారం చూపుతామని మోసం
- కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కార మార్గాలు చూపాలి

**భద్రాచలం, విశాలభారతి:** పదేళ్లపాటు పరిపాలన సాగించిన గత పాలకులు పచ్చి అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేశారని, ప్రధానంగా గోదావరి ముంపు ప్రాంతాలకు ప్రత్యేక కాలనీలు కట్టించి శాశ్వత పరిష్కారాన్ని చూపుతామని హామీ ఇచ్చి వంచనకు గురిచేశారని, 2022 గోదావరి వరదల సమయంలో వరద బాధితులను పరామర్శించేందుకు వచ్చిన ముఖ్యమంత్రి కేసిఆర్ తన నోటిద్వారా ఇచ్చిన వాగ్దానాన్ని కూడా నెరవేర్చలేకపోయారని సిపిఐ జిల్లా కార్యదర్శిఎస్ కె సాబీర్ పాషా అన్నారు. గోదావరి వరదలు, వర్షాల కారణంగా ఇబ్బందుల్లో పడిన భద్రాచలం, బూర్గంపాడు మండలాల్లోని పలు గ్రామాల్లో ఆయన సిపిఐ ప్రతినిధి బృందంతో కలిసి మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక సుభాష్నగర్ కాలనీ శివారు ప్రాంతాలను ఆయన పరిశీలించారు. పలువురు ప్రజలు వచ్చి సమస్యలను ఏకరవు పెట్టారు. వరదలు, వర్షాలు వచ్చి ఈ ప్రాంతం బురదమయంగా రాత్రిపూట భయానకంగా మారుతోందని, దోమలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ అధికారులు ఎవ్వరూ గా పట్టించుకోవడం లేదని వాపోయారు. దీంతో స్పందించిన పాషా అక్కడి నుండే నేరుగా గ్రామ పంచాయితీ ఇఓ శ్రీనివాసరావుకు ఫోన్ చేసి డ్రైన్లు, రోడ్లు, విద్యుత్ స్తంబాలు ఏర్పాటు చేయాలని చెప్పడంతో త్వరలో నివేదికలు తయారు చేసి పనులు ప్రారంభిస్తామని హామి ఇచ్చారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు, ముత్యాల విశ్వనాథం, జిల్లా సమితి సభ్యులు మువ్వా వెంకటేశ్వరరావు, పేరాల శ్రీనివాస్, నలజాల సత్యనారాయణ, ఎస్ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి అనిల్ పోటీ



**భీమదేవరపల్లి, విశాల భారతి**మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా మండలంలోని ముల్కనూర్ కు చెందిన చిటుకూరి అనిల్ ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్నట్లు మంగళవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. గత పదిహేను ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశానని మండలంలోని సీనియర్ నాయకుల సహకారంతో విజయం సాధిస్తానని అనిల్ దీమా వ్యక్తం చేశారు.

## ఎల్ఓసి అందచేత

- దొంత సుధాకర్




**సైదాపూర్, విశాల భారతి** మండలంలోని సైదాపూర్ గ్రామానికి చెందిన దాసరి పవన్ గత కొన్ని రోజులుగా అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చేరగా వైద్యం కోసం అధిక మొత్తంలో ఖర్చయింది. నిరుపేద కుటుంబానికి చెందిన పవన్ తన ఆర్థిక పరిస్థితిని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంత సుధాకర్ దృష్టికి తీసుకెళ్లగా సుధాకర్ స్పందించి బాధితుడి విషయం మంత్రి పొన్నం ప్రభాకర్‌కి తెలుపగా వెంటనే మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించి సీఎం సహాయనిధి నుంచి రూ.250000 మంజూరు చేయించారు. దీనికి సంబంధించిన ఎల్వోసీని మంగళవారం పవన్ కు అందజేయగా, మంత్రి పొన్నం ప్రభాకర్ కు కుటుంబ సభ్యులు స్థానిక నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- పరిసరాలు పరిశుభ్రత, దోమతెరలు వాడాలి
- వైద్యాధికారి కారం మధు

**కరకగూడెం, విశాలభారతి:** వానలు బాగా పడుతున్నాయి. డెంగ్యూ కేసులు నమోదు అవుతున్నాయి. రాష్ట్రాల్లో ప్రమాదకరమైన జికా వైరస్ వ్యాపిస్తోందనే వార్తలు వస్తున్నాయి డెంగ్యూ, జికాలకు సంబంధించిన కొన్ని లక్షణాలు ఒకే విధంగా ఉంటాయి. ఇందువల్ల ఎవరికైనా జ్వరం తగ్గపోతే వెంటనే వైద్యున్ని సంప్రదించాలి. ఈ రెండు రకాల జ్వరాలు ఏడియన్ అనే దోమల ద్వారా వ్యాప్తి చెందుతాయి. ఇవి సాధారణంగా పగటి పూటే కుడతాయి. డెంగ్యూ కేవలం దోమలు కుట్టడం ద్వారా మాత్రమే వ్యాప్తి చెందుతుంది. జికా మాత్రం దోమలతో పాటుగా భక్షం ద్వారా, లైంగిక సంపర్కం ద్వారా, గర్భంలో ఉన్న శిశువులకైతే తల్లుల ద్వారా సంక్రమిస్తుంది. వెంటనే చికిత్స చెసుకోపోతే గర్భస్త శిశు లోపాలతో పుట్టే అవకాశం ఉంటుందనీ వైద్యులు చెబుతున్నారు.



## కాంటాక్ట్ కార్మికుల వేతన బకాయిలు చెల్లించాలి

- ఆసుపత్రి సూపర్డెంట్ కి వినతి పత్రం అందజేత

**మణుగూరు, విశాలభారతి:** ప్రభుత్వ 100 పడకల ఆసుపత్రి కాంటాక్ట్ కార్మికుల నాలుగు నెలల వేతన బకాయిలు చెల్లించాలని కోరుతూ సామాజిక సేవకులు కర్నే బాబురావు ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికులు ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ కోట సునీల్ కి మంగళవారం నాడు ఆసుపత్రి ఆవరణలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ మణుగూరు ప్రభుత్వ వంద పడకల ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించి గత నాలుగు నెలలుగా సంబంధిత కాంట్రాక్టర్ జీతాలు చెల్లించడం లేదని వేతనాలు అందక కాంటాక్ట్ కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీంతోపాటు కాంట్రాక్ట్ కార్మికుల సంక్షేమానికి సంబంధించి ఈపిఎఫ్ అమలు చేయాలని, ప్రతి నెల క్రమం తప్పకుండా ఐదో తేదీ నాటికి సంబంధిత కాంట్రాక్టర్ చే రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం వేతన బకాయిలు వారి బ్యాంకు ఖాతాలలో జమ అయ్యేవిధంగా తగు చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేస్తానని తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో కాంటాక్ట్ కార్మికులు మణి, రమణ, రాణి, ప్రమీల, అన్నపూర్ణ, నాగమణి, హరిబాబు, ముత్తయ్య వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## నిఘా నేత్రాల ఏర్పాటుకు చేయూతనిచ్చిన జెన్నారెడ్డి


**నూతనకల్, విశాలభారతి:** మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జెన్నారెడ్డి ప్రతాపరెడ్డి సహకారంతో లక్ష రూపాయల వ్యయంతో ఆరు నిఘా నేత్రాలను ఏర్పాటుచేసి మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో తుంగతుర్తి సీఐ శ్రీను,ఎస్సై జూకూరు సైదులు లు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు,దొంగతనాలు, దోపిడీలు వంటి పలురకాల దుశ్చర్యలు జరగకుండా గ్రామం ప్రశాంత వాతావరణంలో ఉండడానికి ఇలాంటి నిఘా నేత్రాలను ఏర్పాటు చేయడం,ఇలాంటి కార్యక్రమాల ఏర్పాటుకు పెద్దలు చేయూత నందించడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుర్రం సత్యనారాయణ,పిఏసిఎస్ డైరెక్టర్ పసుల వెంకన్న యాదవ్, నాయకులు అనంతుల వెంకన్న, పసుల రవి యాదవ్,ధర్మారపు రాములు తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్లో తెలంగాణకు తీరని అన్యాయం

- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యూత్ నాయకులు
- బొల్లగాని సుబ్బు గౌడ్



**పాలకీడు, విశాలభారతి:** పార్లమెంటులో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు బొల్లగాని సుబ్బు గౌడ్ విమర్శించారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక బడ్జెట్ ప్రవేశపెట్టిందని విమర్శించారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు నిధుల కేటాయింపు సరిగా లేదని అన్నారు.తెలంగాణలో ఇద్దరు కేంద్ర మంత్రులు, ఆరుగురు బిజెపి ఎంపీలు ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్రానికి మాత్రం బడ్జెట్లో మోడీ ప్రభుత్వం అన్యాయం చేసిందన్నారు. మోడీకి ఆదాని, అంబానీ మీద ఉన్న ప్రేమ రాష్ట్రం పైన లేదని మండిపడ్డారు.



## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**భీమదేవరపల్లి విశాల భారతి** సీజనల్ వ్యాధులపై మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ప్రదీప్ మంగళవారం సూచించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధులను నిర్లక్ష్యం చేస్తే అవి ప్రమాదకరంగా మారి ప్రాణాలు కూడా బలిగొంటాయని ఆయన అన్నారు. దగ్గు, జ్వరం, ఒంటి నొప్పులతో పాటు ఇతర రకాలైన వ్యాధులు ఉన్నవారు వెంటనే స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులను సంప్రదించాలన్నారు. అవసరమైన వారికి రోగనిర్ధారణ పరీక్షలు చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఆసుపత్రి ఫార్మసీలో మందుల కొరత లేదన్నారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో నీటిని నిల్వ ఉండకుండా చూడాలని డాక్టర్ కోరారు.



## ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అభివృద్ధికి కృషి

■ రాంరెడ్డి దామోదర్ రెడ్డి

**సూర్యాపేట, విశాలభారతి** సూర్యాపేట జనరల్ ఆస్పత్రిని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించేలా కృషి చేస్తామని మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణారెడ్డితో కలిసి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో పలు వార్డులను సందర్శించి అందుతున్న వైద్య సేవలను రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ వైద్యులు మంచి వైద్యం అందిస్తుండడంతో జనరల్ ఆసుపత్రికి సూర్యాపేట ప్రాంతంతో పాటు కోదాడ, హుజూర్నగర్, తుంగతుర్తి, నకిరేకల్ ప్రాంతాల నుండి రోగులు వస్తున్నారని గుర్తు చేశారు. ప్రస్తుతం జనరల్ ఆసుపత్రిలో 600 బెడ్స్ ఉన్నాయని, రోగుల సంఖ్య పెరుగుతున్నందున 1,000 బెడ్లకు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఆసుపత్రిలో మరికొన్ని స్పెషాలిటీ వైద్యం అందించేందుకు ప్రభుత్వం నుండి కావలసిన ఎక్విప్మెంట్ ను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కలుస్తామన్నారు. ఆయన వెంట వైద్యులు డాక్టర్ జనార్దన్, డాక్టర్ నరసింహ, డాక్టర్ సంధ్య ఉన్నారు.

## గత ప్రభుత్వ తప్పిదాల వల్లనే భూ సమస్యలు

■ ఆత్మహత్యాయత్నాలతో సమస్యలకు పరిష్కారం రాదు
■ బాధితుల పక్షాన ఎప్పుడూ అండగా నేను నిలబడతా
■ వి. హనుమంతరావు



**సూర్యాపేట, విశాలభారతి** గత ప్రభుత్వాలు అవలంభించిన విధానాలు, తప్పిదాల వల్లనే నేడు అనేకమంది రైతులు, సామాన్య ప్రజలు భూ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని మాజీ రాజ్యసభ సభ్యులు, మాజీ పిసిసి అధ్యక్షులు వి. హనుమంతరావు అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నడిగూడెం మండలం రామాపురం గ్రామానికి చెందిన రైతు మేడం ముత్తయ్య కు వారసత్వంగా వచ్చిన భూమిని ఇతరులు కబ్జా చేయడం బాధాకరమన్నారు. రైతుకు వచ్చిన భూ సమస్య విషయంలో అప్పటి రెవెన్యూ అధికారులదే పూర్తి తప్పిదమని తెలిపారు. ధరణి లోపాలను అడ్డుపెట్టుకొని గత పాలకులు అధికారులు ఎన్నో పొరపాట్లు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పటేల్ పట్వారి వ్యవస్థ గ్రామాల్లో ఉన్నప్పుడు ఈలాంటి భూ సమస్యలు లేవని, ఆ వ్యవస్థ రద్దు కావడంతో దానికి తోడు ధరణి రావడంతో అనేక భూ సమస్యలు పెరిగాయన్నారు. సమస్యలు పరిష్కారం అయ్యే వరకు బాధితుల పక్షాన తాను ఎల్లప్పుడూ అండగా నిలబడుతా అన్నారు. ఈ సమావేశం లో కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట మండల అధ్యక్షులు కోతి గోపాల్ రెడ్డి, అంజద్ అలీ, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## వేల్పుల్ తహసీల్దార్ బదిలీ

**వేల్పూర్ విశాల భారతి** వేల్పూర్ మండల కేంద్రంలోని తాసిల్దారుగా పనిచేస్తున్న సరిత మంగళవారం నిర్మల్ జిల్లాకు బదిలీ అయ్యారు. ఎన్నికలవేళ వేల్పూర్ మండలానికి ఆమె తహసీల్దారుగా వచ్చారు. ఆమె బదిలీ సందర్భంగా ఆమెను రెవెన్యూ సిబ్బంది సన్మానించారు. సన్మాన కార్యక్రమంలో ఆర్ఐ వేణు, డిప్యూటీ తాసిల్దార్ సరిత, జూనియర్ అసిస్టెంట్ మహేష్, సీనియర్ అసిస్టెంట్ స్వాతి, వీఆర్ఏలు గంగమలు, బాలు, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు గుండు సున్నా

■ తెలంగాణా పై కేంద్రం వివక్ష - విప్ బీర్ల
■ ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి రాష్ట్రానికి నిధులు తేలేకపోయారు



**ఆలేరు, విశాలభారతి:** కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు మొండిచేయి చూపారని రాష్ట్రానికి పెద్దగా నిధులు కేటాయించపోవడం పై ప్రభుత్వవిప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తీవ్ర స్థాయిలో ఫైర్ అయ్యారు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క ఢిల్లీ వెళ్లి మోదీ ని నిధులు కేటాయించలని అడిగినా మోడీ సర్కారు తెలంగాణా పై దయ చూపలేదన్నారు. తెలంగాణ పై కేంద్ర ప్రభుత్వం పక్షపాత వైఖరిని అవలంభిస్తుందని బడ్జెట్ లో రాష్ట్ర ప్రాజెక్ట్ లకు మొండి చేయి చూపిందని కేంద్రం తెలంగాణా పై వివక్ష చూపుతుందని రాష్ట్రంలో ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఉన్నా తెలంగాణాకు బడ్జెట్ కేటాయించకపోవడం పై ఎందుకు నోరు మెదపడం లేదని అన్నారు. తెలంగాణా పై బీజేపీ ఎంపీలకు ప్రేమ ఉంటే కేంద్రం తో కొట్లాడి తెలంగాణా కు నిధులు తేవాలని కోరారు. లేకపోతే రాజీనామా చేయాలన్నారు, మిత్రపక్షం ఆంధ్రప్రదేశ్ కు బడ్జెట్ లో నిధులు మల్లింపుకుంటుంటే మన రాష్ట్ర బీజేపీ ఎంపీలు అసలు ఏమి పట్టనట్టు ఉంటున్నారు.



## ఆస్పత్రిని సందర్శించిన జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి

■ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ధర్పల్లి విశాల భారతి:** సీజనల్ వ్యాధులు ప్రబలించడం వల్ల ధర్పల్లి మండల కేంద్రంలో గల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ తుకారం రాథోడ్ మాట్లాడుతూ.. వర్షాకాలం ప్రారంభమైన సందర్భంగా సీజనల్ వ్యాధులు ప్రబలించడం వల్ల ధర్పల్లి సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించడం జరిగిందని అనంతరం రిజిస్టర్లు పరిశీలించి ఆస్పత్రి ఉద్యోగులందరికీ తో సమావేశం ఏర్పాటు చేశారు. ప్రసూతి రిజిస్టరు, క్షయ వ్యాధి కేసుల రిజిస్టర్, ఐ.ఎల్.ర్, ఫార్మసీ, లాబరేటరీ ,వార్డులను పరిశీలించారు. సీజనల్ వ్యాధులు పట్ల ఉద్యోగులందరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుశాంత్, నర్సింగ్ ఆఫీసర్ రమేష్, అరుణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

**మునుగోడు, విశాల భారతి** మండలంలోని గంగోరిగూడం గ్రామంలోని మంగళవారం ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి చరణ్ సహకారంతో నోట్ బుక్స్ ,బ్యాగ్స్ ,పెన్స్‌ను బిసి యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానుగంటి విజయ్ గౌడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో చదివే నిరుపేద విద్యార్థుల కోసం కస్తూరి ఫౌండషన్ చేసే సేవా కార్యక్రమాల పట్ల హర్షణీయం వ్యక్తం చేశారు. విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు సాధించి వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, గంగోరిగూడం గ్రామానికి మంచి పేరు తీసుకరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కస్తూరి ఫౌండేషన్ సభ్యులు పిన్నింటి నరేందర్ రెడ్డి , వీరమళ్ల కార్తిక్ గౌడ్, కొప్పు రామకృష్ణ , ఉపాధ్యాయులు, బిఆర్ఎస్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సమస్యల పై వినతి పత్రం అందజేత

**బెల్లంపల్లి, విశాల భారతి** బెల్లంపల్లి ఎంసిపిఐయు పార్టీ పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్, ఎం సిపిఐ జిల్లా కార్యదర్శి పసు లేటివెంకటేష్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కి బెల్లంపల్లిలో సమస్యల పైన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సానిటేషన్, వీధి కుక్కల బెడద, రోడ్లపై గుంతలు, వార్డులలో వీధి దీపాలు నిరంతరం వెలుగుతూ ఉండడంతో ఆరేపల్లి రమేష్, పశులేటి వెంకటేష్ మాట్లాడుతూ.. బెల్లంపల్లిలోని 34వ వార్డులలో శానిటేషన్, దోమలు, ఈగలు చాలా ఉండడం వలన ప్రజలకు డెంగ్యూ మలేరియా వచ్చే అవకాశం ఉన్నందున వెంటనే శానిటేషన్ చేయించాలని, అదేవిధంగా బెల్లంపల్లి కాల్ టెక్స్ నుండి కొత్త బస్టాండ్ వరకు రోడ్డుమీద గుంతలు ఉండడం వలన బాటసారిలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈ సమస్యల పై పరిష్కారం చూపని యెడల ఎంసిపిఐయు పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరిస్తున్నాం.




## డోర్నకల్ నియోజకవర్గంలో పర్యటించిన కలెక్టర్

**డోర్నకల్,విశాలభారతి:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కస్తూరిబా పాఠశాల, అంగన్వాడి సెంటర్, మండల ప్రజా పరిషత్ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులు పరిశీలించిన జిల్లా కలెక్టర్,ఈ సందర్భంగా కలెక్టర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వర్షాకాలం సీజన్లో ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, పిహెచ్ సి పరిధిలోని (13) సబ్ సెంటర్స్ ద్వారా ఆరోగ్య కార్యకర్తలు, మండల వైద్యాధికారులు, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు ఇంటింటి సర్వే చేసి విష జ్వరాలు ప్రబలకుండా, సానిటేషన్, వైద్య సూచనలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇప్పటివరకు ఏమైనా విష జ్వరాలు వచ్చాయా అనే విషయమై సంబంధిత వైద్య అధికారులను అడిగి తెలుసుకున్నారు,ప్రభుత్వ ఆసుపత్రుల్లో నార్మల్ డెలివరీలను ప్రోత్సహించాలని, గ్రామాల వారి గా వైద్య సేవలు అందించే నివేదికను ప్రతిరోజు సమర్పించాలన్నారు. కస్తూరిబా పాఠశాలలో పిల్లలకు నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందించాలని పాఠశాలలో ని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని త్రాగునీరు, విద్యుత్తును ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, ప్రతి విద్యార్థిని గమనిస్తూ తన ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు,రాజు తండాలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు అందిస్తున్న పౌష్టిక ఆహారం మెనూ ప్రకారం అందించాలని అంగన్వాడీ టీచర్లను ఆదేశించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజాపాలన కౌంటర్ ను సందర్శించారు, దరఖాస్తులను వెంటనే నమోదు చేయాలన్నారు. అనంతరం స్థానిక తహసిల్దార్ , ఎంపీడీవో, వైద్యాధికారు, పంచాయతీ రాజ్, సంబంధిత అధికారులతో వర్షాకాలం (యాక్షన్ ప్లాన్) అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణవేణి, ఎంపీడీవో శ్రీనివాస్, మండల వైద్యాధికారినీ డాక్టర్ సాద్విజ, ఎంపీఓ మీర్జా, సిహెచ్ఓ వీరబాబు, తదితరులు ఉన్నారు



## విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి

**శాలిగౌరారం, విశాలభారతి:** ప్రమాదవశాత్తు తెగిన విద్యుత్తు తీగలు తగిలి పాడి గేదె మృతి చెందిన సంఘటన శాలిగౌరారం గ్రామ శివారులో జరిగింది. ఇందుకు సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి. శాలిగౌరారం గ్రామానికి చెందిన శేషబట్టర్ నర్సింహాచార్యులు పాడి గేదె ఆకారం రోడ్డులో ఉన్న వైకుంఠధామం వద్ద మేత మేస్తుండగా తెగిపోయి కిందపడిన విద్యుత్తు ప్రమాదవశాత్తు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. మృతి చెందిన పాడి గేదె విలువ దాదాపు 50 వేల వరకు ఉంటుందని భాదితుడు నర్సింహాచార్యులు తెలిపారు. విద్యుత్తు అధికారులు నష్టపరిహారం చెల్లించాలని కోరారు.



## సెకండ్ ఏఎన్ఎంల సమస్యలు పరిష్కారం చేయాలి

■ ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ

**వనపర్తి, విశాల భారతి::** సెకండ్ ఏఎన్ఎంల జిల్లా కమిటీ సమావేశం ఏఐటియుసి కార్యాలయంలో శివ లీల అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటిసి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీహరి జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణలు మాట్లాడుతూ సెకండ్ ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలని.. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అన్నారు. ఏఎన్ఎంలకు ఇచ్చే వేతనాలనే సెకండ్ ఏఎన్ఎం లకు కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలని.. ఏఎన్ఎంల పోస్టులు భర్తీ చేయాలని ఆ పోస్టుల భర్తీలో సెకండ్ ఏఎన్ఎంలకు వెయిటేజ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ టౌన్ కార్యదర్శి రమేష్, సెకండ్ ఏఎన్ఎంల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కృష్ణవేణి, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.


## ఇది దేశ బడ్జెట్ కాదు కుర్చీ కాపాడుకునే బడ్జెట్

■ కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు మొండి చేయి



**కల్వకుర్తి, విశాలభారతి** కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ ప్రకటించిన కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు మొండి చేయి చూపారని కర్తాల్ మండల ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షుడు షాబుద్దీన్ మంగళవారం ఒక ప్రకటనలో ఎద్దేవా చేశారు. కేంద్రం తెలంగాణపై వివక్ష చూపుతూ బడ్జెట్లో తెలంగాణకు నిధులు కేటాయించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. పార్లమెంట్ లో 8 మంది తెలంగాణ బీజేపీ ఎంపీ అభ్యర్థులు ఉన్నా అందులో ఒక కేంద్ర మంత్రి, ఒకరు కేంద్ర సహాయ మంత్రి ఉన్నా తెలంగాణకు బడ్జెట్ తెకపోవడం చేతగాని తనమే అని ఆవేదన వ్యక్తం చేశారు.

## మొదటి నుండి పార్టీలో ఉన్న అభ్యర్థులనే బలపరచండి



**దేవరుప్పుల విశాల భారతి** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో మొదటి దశ అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియ ముగిసింది. ఇందులో భాగంగానే దేవరుప్పుల యూత్ కాంగ్రెస్ మండల కమిటీ అధ్యక్ష, ఇతర పోస్టుల కోసం పదకొండు మంది అభ్యర్థులు నామినేషన్ వేశారు. మండల కమిటీలో మొత్తం 15 పదవులు అందుబాటులో ఉన్నాయి. అభ్యర్థుల స్క్రూటినీ అనంతరం ఆగస్ట్ 5 నుండి సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుంది. అభ్యర్థికి మద్దతుగా యూత్ కాంగ్రెస్ సభ్యులు సభ్యత్వం తీసుకోవాల్సి ఉంటుంది. సభ్యత్వాల సంఖ్య ఆధారంగా అధిక సభ్యత్వాలు చేయించిన అభ్యర్థి అధ్యక్షుడిగా నియమించబడుతాడు. మిగిలిన పోస్టులు కూడా అభ్యర్థులు చేయించిన సభ్యత్వాల సంఖ్య ఆధారంగా కేటాయించబడుతాయి. గత పది సంవత్సరాలుగా ప్రతిపక్షంలో ఉండి ఓవైపు బీఆర్ఎస్ నాయకులతో మరో వైపు పోలీసులు,అధికారులతో అనేక ఇబ్బందులు ఎదుర్కొని నిలబడి,పార్టీ బలోపేతానికి కృషి చేసిన యువకులు ఇప్పుడు దురదృష్టవశాత్తు వెనక్కి నెట్టబడుతున్నారు. పని చేయని వారు, పార్టీలోకి కొత్తగా వచ్చిన వారు,సామర్థ్యం లేని వారు ఇవాళ ముందు వరుసలో నిలుస్తున్నారు. ఒకవేల కాంగ్రెస్ అధికారంలోకి రాకపోతే వీరందరూ కాంగ్రెసును వీడి బీఆర్ఎస్ చెంతన చేరే వారు. ఏదయినా కారణాలతో భవిష్యత్తులో అధికారం కోల్పోతే పార్టీ మారే వారిలో ముందు వీరే ఉంటారు. బీఆర్ఎస్ ఓడిపోతుందని గ్రహించి ఎన్నికలకు కొద్దీ రోజుల ముందు కాంగ్రెస్ లో చేరిన వారు,గెలిచిన తరువాత వచ్చిన వారెవరికీ ఈ యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో,భవిష్యత్తులో జరిగే ఏ ఎన్నికల్లో కూడా మద్దతు ఇవ్వవద్దని,కమిటీలో ఉన్న అన్ని పదవుల్లో మొదటి నుండి పార్టీలో ఉన్న అభ్యర్థులకే మద్దతు ఇవ్వండని,కాంగ్రెస్ పార్టీని కాపాడండని,గ్రామాల్లో ఉన్న యువకులు ఈ విషయం దృష్టిలో పెట్టుకుని అభ్యర్థులకు మద్దతివ్వాలని,కాంగ్రెస్ పార్టీకి పట్టుకొమ్మలుగా నిలిచిన సీనియర్ కార్యకర్తలు,నాయకులు ఈ విషయం దృష్టిలో పెట్టుకుని అభ్యర్థులకు మద్దత్తు తెలపాలని ఓయూ జేఏసీ నాయకుడు ఇప్ప పృధ్వీ రెడ్డి కోరారు.

## బడ్జెట్లో తెలంగాణకు తీరని అన్యాయం

■ పంతంగి వీరస్వామి గౌడ్




**సూర్యాపేట, విశాలభారతి** పార్లమెంటులో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పంతంగి వీరస్వామి గౌడ్ విమర్శించారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక బడ్జెట్ ప్రవేశపెట్టిందని విమర్శించారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు నిధుల కేటాయింపు సరిగా లేదని అన్నారు. తెలంగాణలో ఇద్దరు కేంద్ర మంత్రులు, ఆరుగురు బిజెపి ఎంపీలు ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్రానికి మాత్రం బడ్జెట్లో మోడీ ప్రభుత్వం అన్యాయం చేసిందన్నారు. మోడీకి ఆదాని, అంబానీ మీద ఉన్న ప్రేమ రాష్ట్రం పైన లేదని మండిపడ్డారు. నిరుద్యోగులకు బడ్జెట్లో అన్యాయం జరిగిందన్నారు.



## ఎన్నికల్లో ఇచ్చిన గ్యారంటీలను అమలు చేయాలి

**బాల్కొండ,విశాలభారతి** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన గ్యారంటీలను పక్కాగా అమలు చేయాలని బిజెపి నిజామాబాద్ జిల్లా అధికార ప్రతినిధి కలిగోట గంగాధర్ డిమాండ్ చేశారు. మంగళవారం ఏర్గట్ల మండల కేంద్రంలోని బద్దం సంఘంలో ఏర్గట్ల మండల బిజెపి అధ్యక్షుడు ఎలేటి నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అధికార ప్రతినిధి కలిగోట గంగాధర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే కాలంలో పార్టీ అధికారంలోకి రావడానికి ప్రతి కార్యకర్త సైనికుడి లాగా పని చేయాలని పిలుపునిచ్చారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చినటువంటి గ్యారంటీలను పక్కాగా అమలు చేయాలని, లేకుంటే బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వాన్నిహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శంకర్, సోమ, రాజరెడ్డి, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ ధాన్యాన్ని నిర్ణీత గడువులో ఇవ్వాలి



**వనపర్తి, విశాల భారతి::** కేంద్ర ఆహార సంస్థకు ఇవ్వాల్సిన సి.యం.ఆర్ ధాన్యాన్ని నిర్ణీత గడువులో అప్పగించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్ ఆదేశించారు. మంగళవారం ఐ.డి. ఓ సి సమావేశ మందిరంలో జిల్లాలోని మిలర్లతో ధాన్యం అప్పగింత పై సమీక్ష నిర్వహించారు. 202223 సంవత్సరానికి సంబంధించి మిల్లు వారీగా ఇవ్వాల్సిన ధాన్యం, 202324 సంవత్సరంలో అప్పగించాల్సిన ధాన్యం పై మిల్లు వారీగా యజమానితో సమీక్ష నిర్వహించారు. నిర్ణీత గడువులోగా ధాన్యం అప్పగించాలని అందుకు మిల్లు సామర్థ్యం మేరకు ఆడించి ధాన్యం అప్పగించాలని సూచించారు. లేని పక్షంలో రెవెన్యూ రికవరి యాక్టు ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అందువల్ల నాణ్యమైన ధాన్యాన్ని సిద్ధం చేసి ఎఫ్.సి.ఐ కి అప్పగించాల్సిందిగా ఆదేశించారు. ఇందులో పౌర సరఫరాల శాఖ నుండి అకౌంటెంట్ బాలు నాయక్, జిల్లాలోని రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.



# నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే చర్యలు తప్పవు

**వనపర్తి, విశాల భారతి::** ప్రైవేట్ ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ సెంటర్లు పి.సి.పి. యాక్ట్ 1994 కు లోబడి పని చేయాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ సూచించారు. నిబంధనలకు అనుగుణంగానే కొత్త రిజిస్ట్రేషన్లు, రెన్యువల్ చేయడం జరుగుతుందని తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వనపర్తి జిల్లాలో కొత్తగా ఆసుపత్రులు, ఉన్న వాటికి రెన్యువల్ అనుమతులు మంజూరు చేసేందుకు జిల్లా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమావేశం ఏర్పాటు చేయగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అధ్యక్షత వహించారు. కొత్తగా 3 ప్రైవేట్ ఆసుపత్రులు, 5 క్లినిక్ లు, మిగిలినవి రెన్యువల్ కు కలుపుకొని 23 దరఖాస్తులు, కొత్తగా ఆయుష్ క్లినిక్ లో కోసం (9) దరఖాస్తులు రాగా వాటిని నిబంధనల మేరకు సమర్పించిన డాక్యుమెంట్లు, ఫోటోలను కమిటీలో క్షుణ్ణంగా పరిశీలించారు అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ గర్భస్థ శిశువు స్కానింగ్ చేయడానికి పి.సి.పి యాక్టు 1994 ను పాటించాలని సూచించారు. లేని పక్షంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆయుష్ క్లినిక్ కు వచ్చిన 9 ప్రతిపాదనలకు కమిటీ ఆమోదం తెలిపిందని అన్నారు. కమిటీ మెంబర్ కన్వీనర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జయచంద్ర మోహన్, డా. భాస్కర్ ప్రభాత్, ఇతర డాక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

**శాలిగౌరారం, విశాలభారతి:** భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శాలిగౌరారంలో ఘనంగా నిర్వహించారు.అంబేద్కర్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేశారు. ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రేడ్,కస్తూరిభా గురుకుల పాఠశాల,జడ్పి స్కూల్ ల్లో విద్యార్థులకు నోట్ బుక్స్,పెన్నులు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందాల సమరం రెడ్డి, సీనియర్ నాయకులు బండపల్లి కొమరయ్య గౌడ్,షేక్ ఇంతియాజ్ అహ్మద్,చాడ సురేష్ రెడ్డి, చామల మహేందర్ రెడ్డి,జైపాల్ రెడ్డి,కట్టగూరి సురేందర్ రెడ్డి,చింత ధనంజయ్య,గూని వెంకటయ్య, బెల్లి వీరభద్రం, జోగు శ్రీనివాస్,నరిగే నర్సింహా,లోడంగి మహేష్,పాకాల సతీష్,వేముల గోపీనాథ్,పెరుమాండ్ల నరేష్,బొడ్డు నగేష్ ,పుల్లూరి దేవేందర్ ,కట్లకుంట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్మిత సభర్వాల్ పై చర్యలు తీసుకోవాలి

■ మీసాల ఉపేందర్



**పాలకీడు, విశాలభారతి:** దేశవ్యాప్తంగా ఉన్న దివ్యంగుల మనోభావాలు దెబ్బతినేలా కామెంట్ చేసిన ఐఏఎస్ అధికారి స్మిత సబర్వాల్ పై ఆర్పిడి 2016 చట్టం ప్రకారం క్రిమినల్ కేసు నమోదు చేసి,ఆమెను వెంటనే సస్పెండ్ చేయాలని విజెఏసి జిల్లా అధ్యక్షులు, తాజా మాజీ ఎంపిటీసీల ఫోరమ్ జిల్లా కార్యదర్శి మీసాల ఉపేందర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ సివిల్స్ సర్వీసెస్ నియామకాల్లో దివ్యంగులకు రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లు అవసరం లేదని రాజ్యాంగాన్ని ధిక్కరించిన ఆమె, రాజ్యాంగం కల్పించిన ఉన్నత ఉద్యోగానికి తక్షణమే రాజీనామా చేయాలన్నారు. ఎవరు కూడా రిజర్వేషన్ కోసం దివ్యంగులు కారని, వైకల్యం శక్తిసామర్థ్యాల మీద ప్రభావితం చూపదని శాస్త్రవేత్త స్టీఫెన్ హాకింగ్, ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు గ్రహీత సూదిని జైపాల్ రెడ్డి, సుధాచంద్రన్, లూయిస్ బ్రెయిలీ, సురేష్ అద్వానీ,రామభద్రచర్యా, లాంటి ఎంతో మంది దివ్యాంగులు వివిధ రంగాల్లో విశేష సేవలు అందించి నిరూపించారని వారందరి జీవిత చరిత్రలు తెలుసుకోవాలని సూచించారు.

# తెలంగాణ పై బిజెపికి ఎందుకీ వివక్ష

■ కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు మొండి చేయి



**కల్వకుర్తి విశాల భారతి** తెలంగాణపై బిజెపి కక్ష సాధింపు చర్యలు చేపడుతుందని, కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు మొండిచేయి చూపిందని జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మిర్యాల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రైతును రాజును చేయాలనే సంకల్పంతో భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా లోటు బడ్జెట్ ఉన్న కూడా తెలంగాణ రాష్ట్రం రైతు రుణమాఫీ చేసి రైతన్నకు చేయూతనిస్తుంటే మంగళవారం కేంద్రం ప్రకటించిన వార్షిక బడ్జెట్లో తెలంగాణకు ప్రత్యేక నిధులు కేటాయించకపోవడం తెలంగాణ ప్రజల పట్ల కేంద్ర వైఖరి మరో మారు బట్టబయలైందని ఎద్దేవా చేశారు. 8 మంది బీజేపీ ఎంపీలను గెలిపించి ఢిల్లీకి పంపితే కాళీ సూట్ కేస్ ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. పక్కన ఉన్న ఆంధ్ర రాష్ట్రానికి, బీహార్ రాష్ట్రానికి ప కొన్ని వేల కోట్ల నిధుల వరద ఇవ్వడం మన రాష్ట్రానికి మొండి చేయి చూపడంలో అంతర్యమేమిటో తెలంగాణ బిజెపి ఎంపీలు చెప్పాలని ప్రశ్నించారు. బిజెపి ఎంపీలు ఇప్పటికైనా కళ్ళు తెరిచి రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించే బదులు కేంద్రం నుంచి నిధులు ఎలా రాబట్టాలో ఆలోచిస్తే బాగుంటుందని మిరియాల శ్రీనివాస్ రెడ్డి హితవు పలికారు.

# రాష్ట్ర విద్యారంగం పట్ల మోడీ కక్ష్య

■ తెలంగాణకి రావాల్సిన విద్యాసంస్థలను కేటాయించలేదు

■ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్



**మేడిపల్లి,విశాలభారతి:** నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి అధిక నిధులు కేటాయించకపోవడం దుర్మార్గమన్నారు. బీజేపీ ప్రభుత్వం విద్య కాషాయీకరణ చేసే విధంగా కుట్ర చేస్తుందని, నూతన జాతీయ విద్యా విధానం ద్వారా విద్య కార్పోరేటీకరణ, కాషాయీకరణ చేసే విధంగా అడుగులు వేయడం శోచనీయం. తెలంగాణ రాష్ట్ర విభజన హామీల్లో ఉన్న విద్యాసంస్థలను తెలంగాణకి కేటాయించకుండా మోడీ ప్రభుత్వం తెలంగాణ పట్ల వివక్ష చూపిస్తు బడ్జెట్ ప్రవేశ పెట్టారు. యూనివర్సిటీల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించక పోవడం ఎంత వరకు సమంజసం అని, తెలంగాణకు సంబంధించి విభజన హామీలో ఉన్న ట్రిపుల్ ఐటీ, జిల్లాకొక కేంద్రీయ విశ్వవిద్యాలయం, జిల్లాకొక నవోదయ పాఠశాల, గిరిజన యూనివర్సిటీకి నిధులు కేటాయించకుండా బడ్జెట్ పెట్టడం తెలంగాణ విద్యారంగంపై బీజేపీ ప్రభుత్వం తన కుట్రను వెల్లడించింది. విద్యను పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నదని, దేశంలో ఉన్న యూనివర్సిటీలను అభివృద్ధి చేయకుండా,దేశంలోకి విదేశీ యూనివర్సిటీలను ఆహ్వానిస్తూ, ప్రభుత్వ యూనివర్సిటీలను నిర్వీర్యం చేయడానికి కుట్రలు పన్నుతున్నారు. విద్యారంగంలో సంస్కరణల పేరుతో శాస్త్రీయ విద్యావిధానాన్ని పాతరేసి పాఠ్యాంశాల్లో మతపరమైన అంశాలను చేరుస్తూ చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు. విద్యార్థులకు స్కాలర్షిప్స్, ఫెల్లోషిప్స్ , మౌలానా ఆజాద్ ఉపకార వేతనాలు, ఇవ్వకుండా ఎగ్గొట్టి కార్పొరేట్ కంపెనీలకు దోచి పెట్టే విధంగా మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తుంది. రాష్ట్ర బీజేపీ ఎంపీలు ఢిల్లీలో పార్లమెంటులో తెలంగాణ విభజన హామీలపై కేంద్రాన్ని నిలదీయాలని, గుజరాత్ గులాంలకు బానిసలుగా ఉండి, తెలంగాణకి ద్రోహులుగా బీజేపీ ఎంపీలు ఉన్నారని, కేంద్ర ప్రభుత్వం విద్యలో 10 శాతం నిధులు కేటాయించాల్సిన అవసరం ఉన్న కేవలం 2 నుండి 3 శాతంలోపు నిధులు మాత్రమే కేటాయిస్తూ విద్యారంగం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, ఈ బడ్జెట్లో విద్యకు సంబంధించినటువంటి వాటిపై జీఎస్టీ ఎత్తివేయకుండా అదనపు భారం మోపడం దుర్మార్గం. తక్షణమే కేంద్ర ప్రభుత్వం విద్యా రంగానికి అధిక నిధులు కేటాయించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సమావేశంలో ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి చిన్న, ఎండీ అన్వర్ , ఉపాధ్యక్షులు హరీష్, నాయకులు గోపి, అరవింద్, మహేష్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.



# నిషేధిత గుట్కా ప్యాకెట్లు పట్టివేత

**భీమదేవరపల్లి విశాల భారతి** ప్రభుత్వం నిషేధించిన గుట్కా ప్యాకెట్లను మంగళవారం పోలీసులు పట్టుకున్నారు. ముల్కనూర్ ఎస్సై సాయిబాబు తెలిపిన వివరాల ప్రకారం.. భీమదేవరపల్లి క్రాస్ వద్ద వేహికల్స్ తనిఖీ చేస్తుండగా ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామానికి చెందిన కాసగోని యాకయ్య, కందిమల్ల వేణుగోపాల్ ఆటోలో అక్రమంగా తరలిస్తున్న నిషేధిత గుట్కా ,అంబర్ ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. వారిద్దరిపై కేసులు నమోదు చేసి,ఆటో సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు. వాటి విలువ రూ.18000 ఉంటుందని అన్నారు. ప్రభుత్వం నిషేధించిన గుట్కాలను విక్రయిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.



# కంటోన్మెంట్ ప్రజలను చల్లగా చూడు తల్లి

■ మొక్కు చెల్లించిన ఎమ్మెల్యే శ్రీ గణేష్

■ సికింద్రాబాద్ జోనల్ కార్యాలయంలో ఘనంగా బోనాల వేడుకలు

**విశాలభారతి, కంటోన్మెంట్:** మారేడుపల్లి జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ కార్యాలయంలో భాగ్యనగర్ మున్సిపల్ జిహెచ్ఎంసి ఉద్యోగుల సంగం ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ దుర్గ ఎల్లమ్మ తల్లి బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ బోనాల వేడుకలకు స్థానిక కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఎల్లమ్మ తల్లి దర్శించుకుని,ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, పూజారులు ఎమ్మెల్యేను ఆశీర్వాదించారు. కంటోన్మెంట్ నియోజకవర్గం ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే శ్రీ గణేష్ అమ్మవారిని కోరుకున్నారు. ఈ వేడుకల్లో 150 డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక, జోనల్ ప్రెసిడెంట్ ప్రకాష్, వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగ్,రావు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు..

# నిరాశ పరిచిన కేంద్ర ఆర్థిక బడ్జెట్

■ టీపీసీసీ లేబర్ సెల్ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి కర్కనాగరాజు



**కూకట్ పల్లి,విశాలభారతి:** పార్లమెంట్ లో ప్రవేశ పెట్టిన ఆర్థిక బడ్జెట్ తెలంగాణా రాష్ట్రంలోని ద్యోగస్తులను నిరాశ పరిచిందన్నారు కర్కా నాగరాజు. తెలంగాణ ప్రజలు పెట్టుకున్న ఆశల పై కేంద్ర ప్రభుత్వం నీళ్లు చల్లింది. పాత ఇన్కమ్ టాక్స్ స్లాబ్ లో మార్పులు లేకపోవడం శోచనీయం. అలాగే తెలంగాణా రాష్ట్రానికి ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో ఎలాంటి కేటాహింపులు లేకపోవడం పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ కు భారీ నిధులు కేటాహించి తెలంగాణాకు మొండి చేయి చూపడం కేంద్ర ప్రభుత్వం ద్వంద వైఖరికి నిదర్శనం అన్నారు.దేశంలో బీజేపీ పాలిత,మిత్రపక్షలకు చెందిన రాష్ట్రాలకు ప్రముఖ్యత ఇవ్వడం పట్ల తెలంగాణా రాష్ట్రం పై వివక్ష చూపడం పట్ల ఐ.యన్.టి.యు.సి కార్మిక నాయకులు, టీపీసీసీ లేబర్ సెల్ గ్రేటర్ కార్యదర్శి కర్క నాగరాజు నిరసన వ్యక్తం చేసారు. తెలంగాణా రాష్ట్రం నుండి ఇద్దరు కేంద్ర మంత్రులు, ఎనిమిది మంది బీజేపీ పార్టీకి చెందిన ఎంపీలు ఉండి కూడా తెలంగాణ రాష్ట్రానికి ఒక్క రూపాయి కూడా తీసుకురావడంలో విఫలమైనారు. పక్కా రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు తమ రాష్ట్రానికి వెళ్ళకోట్ల నిధులు తీసుకుకొనిరావడంలో విజయం సాధిస్తే, మన రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు ఎంపీలు మాత్రం తెలంగాణా రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఉండిపోయారన్నారు..ఇప్పటికి అయినా మంత్రులు ప్రధానమంత్రి ని కలిసి వారితో చర్చించి తెలంగాణా రాష్ట్రానికి నిధులు, ప్రాజెక్ట్స్ తీసుకురావాల్సిన బాధ్యత వారి పై వుంది అని గుర్తు చేశారు.

# ఘనంగా ఉపాధ్యాయునికి వీడ్కోలు సమావేశం



**దేవరుప్పుల విశాల భారతి** దేవరుప్పుల మండలం, సింగరాజుపల్లి గ్రామంలోని అర్జన కాలనీ పాఠశాలలో గత 12 సంవత్సరాలుగా పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయుడు వంగ ఉప్పలయ్య బదిలీ అయ్యి నేలపోగుల పాఠశాలకు వెళ్లడం జరిగింది. తిరిగి ఈ పాఠశాలకు బాస్కుల అంజనేయులు, కొడకండ్ల మండలం రేగుల తండా పాఠశాల నుండి ఉపాధ్యాయులు రావటం జరిగింది. అందులో భాగంగానే మంగళవారం గ్రామంలోని పిల్లల తల్లితండ్రులు, వార్డు మెంబర్ కొంగరి రాములు ఆధ్వర్యంలో ఉప్పలయ్య, ఉపాధ్యాయులను సన్మానం చేశారు. ఈ మేరకు ఉప్పలయ్య మాట్లాడుతూ.. పాఠశాలను గ్రామం మేలును తాను ఏనాటికి మరువలేని అన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి వేణు, అంగన్వాడీ ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. అలాగే పదవీ కాలం పూర్తి అవుతున్న సందర్భంగా ఎంపిడివో లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో ఆత్మీయ వీడుకోలు సమావేశాన్ని నిర్వహించారు. అందులో భాగంగానే మండలంలోని ఎంపిపిగా ఐదు సంవత్సరాలు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి వారికి సేవలందించిన మండల ఎంపిపి బస్వ సావిత్రి మల్లేశం దంపతులను దేవరుప్పుల మండల సీఐటీయూ అధ్యక్షుడు బస్వ రాంచందర్, జిల్లా అధ్యక్షుడు బత్తిని వెంకన్న,కోశాధికారి వెంకట్ రెడ్డి,సభ్యుడు ఐలయ్య ఘనంగా శాలువాతో సన్మానించారు.

# కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు సున్నా

■ రాపాక శ్రీశైలం

**దేవరుప్పుల విశాల భారతి** పార్లమెంటులో ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి సున్నా ఇచ్చిందని బిజెపి ప్రభుత్వంపై బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు రాపాక శ్రీశైలం మండిపడ్డాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడ్జెట్లో తెలంగాణ అనే పదాన్నే వాడలేదని,ఏపి,బీహార్ రాష్ట్రాలకు భారీగా నిధులిచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని మరచారని,కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ ఆత్మగౌరవంపై దెబ్బతీసిందని,బిజెపి ఎంపిలు ఎందుకు మౌనంగా ఉన్నారో చెప్పాలని,ఇది ముమ్మాటికీ కక్ష పూరిత రాజకీయమే దీనికి కారణమని,తెలంగాణ రాష్ట్రంపై బిజెపి ప్రభుత్వానికి ప్రేమ లేదని,కేంద్ర మంత్రులైన కిషన్ రెడ్డి,బండి సంజయ్ లు వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



# బాలిక పాఠశాల తనిఖీ చేసిన డాక్టర్ కళావతి భాయ్

**మహబూబాబాద్, విశాలభారతి:** జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ కళావతి భాయ్, మహబూబాబాద్ లోని ట్రైబల్ వెల్ఫేర్ బాలికల ఆశ్రమ పాఠశాలలోని పిల్లల డార్మెటరీలను, వంట చేసే స్థలం, బోజనశాల, స్టోర్ రూమ్, బాత్రూములు పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలని, చెత్తాచెదారం తప్పనిసరిగా స్థానిక మున్సిపాలిటీ వారితో రెండు రోజులకు ఒకసారి శుభ్రం చేయించుకోవాలని, పిల్లలు తిన్న తర్వాత మిగిలిన అన్నం డస్ట్ బిన్ లో వేసి, దానిని కూడా మున్సిపాలిటీ వారు రోజు తీసుకుపోయే విధంగా చూడాలని హెడ్మాస్టర్, వార్డెన్ సూచనలు చేశారు. బాలికలు రుతుక్రమ పరిశుభ్రతను పాటించాలని, భోజనానికి ముందు మలవిసర్జన తర్వాత తప్పనిసరిగా చేతులను సబ్బుతో శుభ్రపరచుకోవాలని అన్నారు. హెడ్మాస్టర్, వార్డెన్ పాఠశాలలో ఉన్న ఏఎన్ఎం పిల్లలు ఎవరైనా అనారోగ్యం బారిన పడితే వెంటనే యు.పి.హెచ్సికి లేదా ప్రభుత్వ జనరల్ హాస్పటల్ కు తీసుకొని వెళ్లాలని సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డి పి హెచ్ ఎన్ మంగమ్మ, ఆరోగ్య విస్తరణ అధికారి రామకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసయ్య వార్డెన్ అనిత, ఆరోగ్య కార్యకర్తలు మంజుల, అనుష, ఉపాధ్యాయులు హాజరయ్యారు.



# పేకాట స్థావరంపై దాడి.. నలుగురిపై కేసు నమోదు

**కల్వకుర్తి, విశాలభారతి** పేకాట స్థావరంపై దాడి చేసి నలుగురిపై కేసు నమోదు చేసిన సంఘటన మంగళవారం కల్వకుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కల్వకుర్తి శివారులో వ్యవసాయ పొలంలో పేకాట ఆడుతున్నారన్న పక్కా సమారాచారంతో కల్వకుర్తి సీఐ నాగార్జున, ఎస్సై మాధవరెడ్డి సిబ్బందితో కలిసి స్థావరంపై దాడి చేశారు. పేకాట ఆడుతున్న మొగులాలి, మధు, శ్రీనివాస్, వెంకట్ రెడ్డి అనే వ్యక్తులను పట్టుకొని వారి నుండి రూ.20,220 లు, పేక ముక్కలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై మాధవరెడ్డి తెలిపారు.

# నాటిన మొక్కలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి



**వనపర్తి , విశాల భారతి::** లక్ష్యం మేరకు వన మహోత్సవంలో నాటిన మొక్కలను ఆన్లైన్ లో నమోదు చేయాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. మంగళవారం జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులతో వన మహోత్సవం కార్యక్రమం పురోగతి పై వెబ్ఎక్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఈ సంవత్సరం వనపర్తి జిల్లాలో 18 లక్షల 39 వేల మొక్కలు నాటి వాటిని సంరక్షించేందుకు లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందన్నారు. ఇందులో గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా 10 లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యం నిర్దేశించగా ఇరిగేషన్ శాఖకు 2 లక్షల మొక్కలు, మున్సిపాలిటీ, పంచాయతీ రాజ్ ద్వారా మిగిలిన మొక్కలు నాటేందుకు లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు గ్రామీణాభివృద్ధి, అటవీ శాఖ తప్ప మిగిలిన శాఖలు పెద్దగా లక్ష్యాలు సాధించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మొక్కలు నాటి ఆన్లైన్ లో నమోదు చేయాలని ఇదే అంశం పై శుక్రవారం సమావేశం ఉంటుందని ఎప్పటిలోగా మొక్కలు నాటి పూర్తి నివేదికతో రావాలని ఆదేశించారు. ఈ వెబ్ ఎక్స్ సమావేశంలో జిల్లా అధికారులు, మండల ప్రత్యేకాధికారులు, తహశీల్దార్లు, మండల అభివృద్ధి అధికారులు, ఎంపీఒలు తదితరులు పాల్గొన్నారు.

# ఎక్స్‌పో పోస్టర్ ఆవిష్కరణ




**మరిపెడ, విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ లో 26,27,28 తేదీలలో జరగబోయే ఫోటో ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం మరిపెడ మండల ఫోటో గ్రఫీ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఎంపిడిఓ ఆఫీస్ ఆవరణ యందు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు ఫక్రుద్దీన్ మాట్లాడుతూ ఎక్స్పో లో మారుతున్న టెక్నాలజీ పై అన్ని కంపెనీల డెమో కెమెరాలు లభిస్తాయని నిపుణుల అధ్యర్యం లో సెమినార్లు జరుగుతాయి అని ఫోటోగ్రాఫర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు షేక్ ఫక్రుద్దీన్, ప్రధానకార్యదర్శి, బాదావత్ భద్రు,కోశాధికారి, జాటోతు నరేష్ సీనియర్ ఫోటోగ్రాఫర్స్ షేక్ రహీం, గంధం నర్సయ్య పాల్గొన్నారు.



# 'శివం భజే' ట్రైలర్ విడుదల!!


ప్రపంచవ్యాప్తంగా ఆగస్టు 1న విడుదలకి సిద్ధంగా ఉన్న గంగా ఎంటర్టైన్మెంట్స్ 'శివం భజే' చిత్రం ట్రైలర్ నేడు విడుదల చేసారు. ఇటీవల విడుదలైన 'రం రం ఈశ్వరం' పాట లిరికల్ వీడియోకి ఇప్పటికే సామాజిక మాధ్యమాల్లో అనూహ్య స్పందన లభించడంతో చిత్ర నిర్మాత మహేశ్వర రెడ్డి రెట్టింపు ఉత్సాహంతో ఈరోజు ట్రైలర్ లంచ్ ఈవెంట్ గ్రాండ్ గా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హీరో విశ్వక్ సేన్, దర్శకుడు అనిల్ రవిపుడి, సంగీత దర్శకుడు తమన్ హాజరవ్వగా ట్రైలర్ అద్భుతంగా ఉందంటూ వాళ్ళు ప్రశంసలు కురిపించారు. ట్రైలర్ చూస్తే ఇంటర్నేషనల్ క్రైమ్, మర్డర్ మిస్టరీ, సీక్రెట్ ఏజెంట్, శివుడి ఆట లాంటి అనేక అంశాలతో ఆద్యంతం ఆసక్తికరంగా ఉంది. వికాస్ బడిస నేపథ్య సంగీతం కొన్ని సన్నివేశాలని ఎలివేట్ చేయగా శివేంద్ర విజువల్స్ మరికొన్ని చోట్ల హైలైట్ అయ్యాయి. హీరో అశ్విన్ నటనలో విశ్వరూపం చూపించేలా ఉన్నారు. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, "మా "శివం భజే" ట్రైలర్ ఈవెంట్ కి ముఖ్య అతిథులుగా విచ్చేసిన హీరో విశ్వక్ సేన్ గారికి, దర్శకుడు అనిల్ రవిపుడి గారికి, సంగీత దర్శకుడు తమన్ గారికి ధన్యవాదాలు. విడుదలైన కాసేపటికే విజువల్స్, సంగీతం, నిర్మాణ విలువల గురించి ప్రశంసలు రావడం చాలా సంతోషంగా ఉంది. ఇటీవల విడుదల చేసిన మా మొదటి పాట "రం రం ఈశ్వరం" కి వైపుల నుండి అద్భుతమైన స్పందన లభించింది. మా మ్యూజిక్ డైరెక్టర్ వికాస్ బడిస నేపథ్య గీతం, పాటలు ఈ చిత్రానికి చాలా బలమయ్యాయి. హీరో అశ్విన్ బాబు గారు నటనలో విశ్వరూపం చూపించారు. సినిమాటోగ్రాఫర్ శివేంద్ర దాశరథి విజువల్స్ ఇండస్ట్రీ అగ్ర నిపుణులు, ఉన్నతమైన సాంకేతిక విలువలతో మా సంస్థ గంగా ఎంటర్టైన్మెంట్స్ మొదటి చిత్రం ప్రతిష్టాత్మకంగా చిత్రీకరించాం. దర్శకుడు అప్సర్ వినూత్న కథ, కథనాలు అద్భుతంగా వచ్చాయి. ఈ చిత్ర విజయంపై మేము పూర్తి నమ్మకంతో ఉన్నాం. ఆ మహేశ్వరుడి దీవెనలు, అన్ని వర్గాల ప్రేక్షకుల ఆశీస్సులతో ఆగష్టు 1న ఈ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయడానికి సిద్ధంగా ఉన్నాం" అని అన్నారు.

# మిస్టర్ బచ్చన్ నుంచి స్పీకర్‌లను బ్లాస్ట్ చేసే సెకెండ్ సింగిల్



ఫస్ట్ సింగిల్‌తో మెలోడియస్ ట్రీట్ తర్వాత 'మిస్టర్ బచ్చన్' మేకర్స్ స్పీకర్‌లను బ్లాస్ట్ చేసే ఎనర్జిటిక్ మాస్ చార్ట్‌బస్టర్‌ను రిలీజ్ చేయడానికి సిద్ధంగా ఉన్నారు. మాస్ మహారాజా రవితేజ, మాస్ డైరెక్టర్ హరీష్ శంకర్ ల మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'మిస్టర్ బచ్చన్' నుంచి సెకండ్ సింగిల్ రెప్పల్ డప్పుల్ జూలై 25 న విడుదల కానుంది. ఈ పాట పోస్టర్ రవితేజను కలర్ ఫుల్ అవుట్ ఫిట్ లైవ్లీ అవతార్‌లో ప్రజెంట్ చేసింది. రవితేజ మాస్, గ్రేస్‌ఫుల్ మూవ్‌లో కనిపించారు. మిక్కీ జె మేయర్ స్కోర్ చేసిన ఈ పాటలో రవితేజ డ్యాన్స్ ఫ్లోర్ ను అదరగొట్టబోతున్నారు. రవితేజ సరసన భాగ్యశ్రీ బోర్స్ హీరోయిన్ నటిస్తుండగా, జగపతిబాబు, సచిన్ ఖేడేకర్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత.

# "భగవంతుడు" మూవీ స్పెషల్ పోస్టర్ రిలీజ్



యంగ్ టాలెంటెడ్ హీరో తిరువీర్ నటిస్తున్న కొత్త సినిమా "భగవంతుడు". ఈ సినిమాలో ఫరియా అబ్దుల్లా హీరోయిన్‌గా నటిస్తోంది. కన్నడ నటుడు రిషి ప్రధాన పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమాను ఏషియన్ ఫిలిమ్స్ నారాయణ దాస్ నారంగ్, పనస శంకరయ్య గౌడ్ సమర్పణలో రవి పనస ఫిలిం కార్పొరేషన్ బ్యానర్ పై ప్రొడక్షన్ నెంబర్ 1గా నిర్మిస్తున్నారు సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ రవి పనస. ఈ సినిమాతో గోపి.జి దర్శకుడిగా పరిచయమవుతున్నారు. రొమాంటిక్ పీరియడ్ పొలిటికల్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న "భగవంతుడు" సినిమా నుంచి ఈ రోజు హీరో తిరువీర్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు చెబుతూ స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. "భగవంతుడు" సినిమా ప్రస్తుతం రెగ్యులర్ చిత్రీకరణలో ఉంది. అత్యున్నత సాంకేతిక విలువలతో ఈ సినిమా రూపొందిస్తున్నారు. తెలుగు తెరపై ఈ సినిమా ఒక గొప్ప ప్రయత్నంగా పేరు తెచ్చుకోనుంది.

# సూర్య బర్త్ డే స్పెషల్ 'కంగువ' 'ఫైర్ సాంగ్' రిలీజ్



స్టార్ హీరో సూర్య నటిస్తున్న ప్రెస్టీజియస్ మూవీ 'కంగువ' అక్టోబర్ 10న దసరా పండుగ సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. ఈ సినిమా మ్యూజిక్ ప్రమోషన్స్ ప్రారంభించారు. ఈరోజు సూర్య పుట్టిన రోజు సందర్భంగా 'కంగువ' సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ 'ఫైర్ సాంగ్' రిలీజ్ చేశారు. ఈ పాటలో యుద్ధ వీరుడిగా సూర్య మేకోవర్, ఫెరోషియస్ లుక్స్ ఆకట్టుకుంటున్నాయి. దేవిశ్రీ ప్రసాద్ 'ఫైర్ సాంగ్' కు ఫైర్ ఉన్న పవర్ ఫుల్ ట్యూన్ కంపోజ్ చేశారు. శ్రీమణి ఆకట్టుకునే లిరిక్స్ అందించగా అనురాగ్ కులకర్ణి ఎనర్జిటిక్ గా పాడారు. 'ఆది జ్వాల..అనంత జ్వాల..వైర జ్వాల.. వీర జ్వాల..దైవ జ్వాల..దావాగ్ని జ్వాల..' అంటూ ఈ పాట సాగుతుంది. 'ఫైర్ సాంగ్' "కంగువ"కు స్పెషల్ అట్రాక్షన్ కానుంది. "కంగువ" చిత్రాన్ని భారీ పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్ గా దర్శకుడు శివ రూపొందిస్తున్నారు. దిశా పటానీ, బాబీ డియోల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. 'కంగువ' సినిమాను హ్యూజ్ బడ్జెట్ తో ప్రముఖ నిర్మాణ సంస్థలు స్టూడియో గ్రీన్, యూవీ క్రియేషన్స్ బ్యానర్స్ పై కేఈ జ్ఞానవేల్ రాజా, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు. 'కంగువ' సినిమాను మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూషర్స్ తెలుగులో గ్రాండ్ రిలీజ్ చేస్తున్నారు. పీరియాడిక్ యాక్షన్ జానర్ లో ఇప్పటిదాకా తెరపైకి రాని ఒక కొత్త కాన్సెప్ట్ తో ప్రేక్షకుల్ని ఆకట్టుకోబోతోందీ సినిమా. పది భాషల్లో తెరకెక్కుతున్న 'కంగువ' త్రీడీలోనూ ప్రేక్షకుల ముందుకు రానుంది. పలు అంతర్జాతీయ భాషల్లోనూ ఈ సినిమాను రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.



# ఆపరేషన్ రావణ్ సినిమా నన్ను హీరోగా ప్రేక్షకులకు మరింత దగ్గర చేస్తుంది : రక్షిత్ అట్లూరి

పలాస, నరకాసుర వంటి చిత్రాలతో హీరోగా మంచి పేరు తెచ్చుకున్న రక్షిత్ అట్లూరి నటిస్తున్న కొత్త సినిమా "ఆపరేషన్ రావణ్". ఈ సినిమాలో రాధిక శరత్ కుమార్ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని ధ్యాన్ అట్లూరి నిర్మాణంలో న్యూ ఏజ్ సస్పెన్స్ థ్రిల్లర్ గా దర్శకుడు వెంకట సత్య తెలుగు మరియు తమిళ బాషల్లో రూపొందిస్తున్నారు. సంగీర్తన విపిన్ హీరోయిన్ గా నటిస్తోంది. "ఆపరేషన్ రావణ్" సినిమా ఈ నెల 26వ తేదీన ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ నేపథ్యంలో మూవీ హైలైట్స్ తన లేటెస్ట్ ఇంటర్వ్యూలో తెలిపారు హీరో రక్షిత్ అట్లూరి కోవిడ్ టైమ్ లో "ఆపరేషన్ రావణ్" మూవీ ఆలోచన మొదలైంది. "పలాస" సినిమా తర్వాత మా సుధాస్ మీడియాలో ఎలాంటి సినిమా చేయాలనే చర్చ మొదలైనప్పుడు ఇప్పుడు యంగ్ జనరేషన్ ఆడియెన్స్ కు రీచ్ అయ్యేలా థ్రిల్లర్ మూవీ నిర్మిస్తే బాగుంటుందని అనిపించింది. నాన్నగారికి సినిమాల మీద ఉన్న ప్యాషన్ నాకు తెలుసు. పలాస టైమ్ నుంచి ఆయన కథా చర్చల్లో పాల్గొనేవారు. ఆ కాన్ఫిడెన్స్ తోనే ఈ మూవీ చేయాలనుకున్నాం. కథ అనుకున్న తర్వాత సెట్స్ మీదకు వెళ్లేందుకు కావాల్సినంత టైమ్ దొరికింది. అప్పుడు నేను నరకాసుర, శశివదనే రెండు సినిమాలు చేస్తున్నా. ఈ రెండు సినిమాలు కంప్లీట్ చేసేప్పటికి "ఆపరేషన్ రావణ్" కథను బాగా డెవలప్ చేసేంత టైమ్ దొరికింది. పర్ఫెక్ట్ స్క్రిప్ట్ అయ్యాక సెట్స్ మీదకు వెళ్లాం. "ఆపరేషన్ రావణ్" సినిమాలో సందేశం ఏమీ ఉండదు. ఈ సినిమాలో సైకో చిన్నప్పటినుంచి అలా ఉండడు. కొన్ని పరిస్థితుల వల్ల అలా అవుతాడు. మనలో ఆలోచనల అంతర్యుద్ధాన్ని ఇప్పటిదాకా ఎవరూ స్క్రీన్ మీద చూపించలేదు. మా సినిమాలో అలాంటి ప్రయత్నం చేశాం. ఆ సీన్ థియేటర్ లో బాగా ఎంజాయ్ చేస్తారని నమ్మకం ఉంది. నిన్ననే మళ్లీ సినిమా చూశాను. సైకో తన ఆలోచనలను విజువలైజ్ చేసే సీన్ చూస్తూ ఆడియెన్స్ ట్రాన్స్ లోకి వెళ్తారు. పలాస, నరకాసుర చేసిన తర్వాత అన్నీ సీరియస్ రోల్స్ చేస్తున్నాననే అంటున్నారు. నాకూ ఆ భయం ఉంది. అయితే "ఆపరేషన్ రావణ్", శశివదనే సినిమాలు నన్ను కొత్తగా చూపిస్తాయని చెప్పగలను. నన్ను ఆడియెన్స్ కు మరింత దగ్గర చేసే సినిమా అవుతుందని నమ్ముతున్నా.



# ఎన్టీఆర్ తో డాన్స్ అంటే.. జాన్వీ క్రేజీ కామెంట్

ప్రస్తుతం ఇండియాలో బెస్ట్ డాన్సర్స్ అయిన స్టార్ హీరోలు ఎవరంటే వెంటనే తెలుగు హీరోల వైపు అందరూ చూపిస్తారు. టాలీవుడ్ లో అల్లు అర్జున్, రామ్ చరణ్, ఎన్టీఆర్ టాప్ డాన్సర్స్ గా ఉన్నారు. హిందీలో డాన్స్ అంటే హృతిక్ రోషన్ పేరు ప్రముఖంగా వినిపిస్తూ ఉంటుంది. ఈ నలుగురుని బీట్ చేసే డాన్సర్స్ ప్రస్తుతం ఇండియన్ సిల్వర్ స్క్రీన్ పై లేరని చెప్పొచ్చు. మెగాస్టార్ తర్వాత ఆ స్థాయిలో ఛరిష్మాటిక్ డాన్స్ తో అదరగొట్టే స్టార్స్ అంటే వీళ్ళే కనిపిస్తారు. అయితే వీరందరిలో బెస్ట్ డాన్సర్ అంటే ఎక్కువ మంది జూనియర్ ఎన్టీఆర్ పేరు చెబుతారు. తారక్ ఎలాంటి రిహార్సల్స్ లేకుండానే క్లిష్టతరమైన స్టెప్పులు అయిన కూడా ఈజీగా చేస్తాడని చాలా మంది ప్రశంసిస్తూ ఉంటారు. అల్లు అర్జున్, రామ్ చరణ్ అయితే డాన్స్ ప్రాక్టీస్ ముందుగానే చేస్తారు. తారక్ మాత్రం ఆన్ సెట్ లోనే అప్పటికప్పుడు స్టెప్పులు వేసి మెప్పిస్తాడు. అందుకే తారక్ తో డాన్స్ చేయడం చాలా కష్టం అని హీరోయిన్స్ సైతం అంటూ ఉంటారు. అలాగే జూనియర్ ఎన్టీఆర్ తో డాన్స్ చేయడాన్ని ఆస్వాదిస్తామని చెబుతారు. కొరియోగ్రాఫర్స్ కూడా జూనియర్ ఎన్టీఆర్ కోసం అదిరిపోయే స్టెప్పులు డిజైన్ చేస్తారు. ఇదిలా ఉంటే తారక్ ప్రస్తుతం దేవర సినిమా చేస్తోన్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ మూవీ సాంగ్ షూట్ చేసారంట. ఈ సాంగ్ కి బాలీవుడ్ కొరియోగ్రాఫర్ బాస్కో డాన్స్ కంపోజ్ చేశాడు. ఇది వరకు తెలుగులో శ్రీమంతుడు, ధృవ సినిమాలకి అతను వర్క్ చేశాడు. ఓ ఇంటర్వ్యూలో బాస్కో ఎన్టీఆర్ డాన్స్ పై ప్రశంసలు కురిపించారు. దేవర మూవీ కోసం ఎన్టీఆర్ తో వర్క్ చేయడం చాలా ఆనందంగా ఉంది. ఓ సాంగ్ కోసం క్లిష్టతరమైన స్టెప్పులని కూడా చాలా ఈజీగా కంపోజ్ చేసాను. ఇదంతా ఎన్టీఆర్ వలనే సాధ్యం అయ్యింది. సినిమాలో ఎన్టీఆర్ డాన్స్ అదిరిపోతుంది. కచ్చితంగా అందరూ ఎంజాయ్ చేస్తారని బాస్కో చెప్పుకొచ్చారు. అలాగే దేవర సినిమాలో హీరోయిన్ గా నటిస్తోన్న జాన్వీ కపూర్ కూడా ఎన్టీఆర్ డాన్స్ పై ప్రశంసలు కురిపించింది. విక్కీ కౌశల్, హృతిక్ రోషన్ లో ఎవరితో మీరు డాన్స్ చేయడానికి ఇష్ట పడతారు అని యాంకర్ ఓ ఇంటర్వ్యూలో అడిగారు. తాను జూనియర్ ఎన్టీఆర్ తో డాన్స్ చేయడానికి ఇష్టపడతానని జాన్వీ కపూర్ చెప్పింది. ఇప్పటికే దేవర మూవీలో ఒక సాంగ్ లో ఎన్టీఆర్ తో కలిసి డాన్స్ చేశాను. మరో సాంగ్ కూడా ఉంది. అందులో అతనితో కలిసి డాన్స్ చేయడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్న అని జాన్వీ కపూర్ చెప్పుకొచ్చింది. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.



# జామ్ జంక్షన్ పక్కా రీజినల్ బ్యాండ్స్ మ్యూజిక్ కాన్సెప్ట్ అద్భుతంగా వుంటుంది

"జామ్‌జంక్షన్ మ్యూజిక్ కాన్సెప్ట్ నాకు చాలా నచ్చంది. కొత్తగా అనిపించింది. ఇలాంటి కాన్సెప్ట్ ఎక్కడా జరగలేదు. దిన్ని చాలా అద్భుతంగా చేయాలనిపించింది. చాలా మంది ట్యాలెంటెడ్ వాళ్ళని ఒక ఫ్లాట్ ఫాం మీద చూడబోతున్నాం. సిక్స్ బ్యాండ్స్ వన్ బై వన్ పెర్ఫార్మ్ చేస్తుంటే చూడటం మామూలు ఎక్సయిట్మెంట్ వుండదు" అన్నారు డైరెక్టర్ మారుతి. డైరెక్టర్ మారుతి ప్రజెంట్స్ బిగ్గెస్ట్ మ్యూజికల్ ఈవెంట్ జామ్‌జంక్షన్ షో సెప్టెంబర్ 6న హైటెక్స్ గ్రౌండ్స్‌లో జరగనుంది. ఈ రోజు ఈవెంట్ కర్టెన్‌రైజర్ ప్రెస్ మీట్ గ్రాండ్ గా జరిగింది. సెన్సేషనల్ కంపోజర్ తమన్, నిర్మాత ఎస్కేఎన్ ఈ ప్రెస్ మీట్ లో పాల్గొన్నారు. ప్రెస్ మీట్ లో డైరెక్టర్ మారుతి మాట్లాడుతూ.. జామ్ జంక్షన్ లో ఎవరైతే బాగా ఇంప్రెస్ చేస్తారో వారికి క్యాష్ ప్రైజ్ తో పాటు మా మూవీస్ లో ఒక చిన్న సినిమాకి కూడా మ్యూజిక్ చేసే ఛాన్స్ ఇస్తామని అనౌన్స్ చేశాం. ఇది హెల్దీ ఎట్మాస్ఫియర్ లో టీమ్స్ అందరినీ ఎంకరేజ్ చేయడానికి చేస్తున్న ప్రోగ్రాం ఇది. అందరూ వచ్చి ఎంకరేజ్ చేస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. తమన్ ఇక్కడి వచ్చి వీళ్ళందరిని ఎంకరేజ్ చేయడం చాలా అనందంగా వుంది. జామ్‌జంక్షన్ చాలా పెద్దగా గ్రో అవుతుంది. దిన్ని నెక్స్ట్ లెవల్ కి తీసుకెళ్ళబోతున్నాం. పెద్ద రేంజ్ లో ఆడియన్స్ కి చూపించబోతున్నాం' అన్నారు నిర్మాత ఎస్కేఎన్ మాట్లాడుతూ.. మంచి ప్రయత్నం చేస్తున్న టీంలో అందరికీ ఆల్ ది బెస్ట్. లాస్ట్ ప్రెస్ మీట్ లో ఇందులో విన్నర్ కి నా బ్యానర్ లో మ్యూజిక్ చేసే అవకాశం ఇస్తానని చెప్పాను. అది మరోసారి గుర్తు చేస్తున్నాను. మారుతి గారికి, తమన్ గారికి చాలా థాంక్స్. తమన్ గారు చాలా బిజీలో వుండి కూడా ఇక్కడి వచ్చి బ్యాండ్స్ ని విష్ చేయడం చాలా ఆనందంగా వుంది' అన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.